నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 19, డిసెంబర్ 2022 16 పేజీలు










2లో...

# మోడీ హయాంలోనే వైద్యరంగం అభివృద్ధి

## కేంద్ర సహాయ మంత్రి మాన్సుఖ్ మాండవీయ

**బీబీనగర్, డిసెంబర్ 18 ప్రభాతవార్త :** దేశంలో మోడి ప్రభుత్వ హయంలోనే వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందుతుందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి మాన్సుఖ్ మాండవీయ అన్నారు. యాదాద్రి



2 లో..

# కోరలు చాస్తున్న.. కాలుష్య భూతం

- కాలుష్యాల మధ్య జన జీవనం
- లారీల ద్వారా తరలిస్తున్న వ్యర్థ రసాయనాలు
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
- పరిశ్రమల వలన దెబ్బతింటున్న పంటలు
- యువతకు పరిశ్రమలలో ఉద్యోగాలు లేవు
- పరిశ్రమ ప్రాంతాల ప్రజలకు ఆస్పత్రులు లేవు
- హామీలే తప్ప ఆచరణ శూన్యం
- ప్రజల గోడు పట్టించుకోని పరిశ్రమల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు

**చింతలపాలెం, ప్రభాతవార్త :** మండలంలో అంజనీ (చెట్టినాడ్), జువారి రెండు సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల నుండి వెదజల్లే కాలుష్యం జన జీవనంపై విషం చిమ్ముతుంది. నిత్యం పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాలతో సమీప గ్రామీణులు రోగాల బారిన పడుతున్నారు. జనమే కాదు, ఈ కాలుష్యం దెబ్బకు భూములు కూడా ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. ఒకప్పుడు పచ్చగా పంటలు పండిన భూములలో నేడు పంటలు సరిగా పండటం లేదంటే కాలుష్యకోరలు ఎంతలా వాటిని దెబ్బతీశాయో అర్థం చేసుకోవచ్చు.

చింతలపాలెం మండలపరిధిలోని అంజనీ(చెట్టినాడ్)సిమెంట్ పరిశ్రమ వలన వెలువడే రసాయన పరిశ్రమల నుండి వ్యర్థాలు అక్కడ పరిసర ప్రాంతాల ప్రజలు జీవనవిధానాన్నే అతలాకుతలం చేస్తున్నాయి. పరిశ్రమ వ్యర్థాలు నిత్యం బయటకు లారీల ద్వారా వస్తూ పోతున్నాయి. అంతేగాకుండా వర్షాలు కురుస్తున్నపుడు వర్షపు నీటిలో వ్యర్థాలు కలిసి మరింత నష్టాన్ని చేకూరుస్తున్నాయి. పరిశ్రమ నిర్వాహకులు

2 లో..



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు , బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ఇద్దరు యువకులు మృతి
- రెండు గ్రామాల్లో తీవ్ర విషాదం

**మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 18 ప్రభాతవార్త :** మిర్యాలగూడ మండలం తుంగపాడ్ సమీపంలోని సామ్యగానితండా క్రాస్‌రోడ్డు వద్ద శనివారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హైద్రాబాద్‌కు బయలుదేరిన ఎల్లబోయిన శంకర్(28), మూడావత్ సేవా(25) అనే యువకులు అసుపత్రికి చేరకుడానే మార్గమధ్యలోనే ప్రాణాలు విడిచారు.

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన లింగయ్య, సోమమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఏకైక కుమారుడు శంకర్ ఉన్నారు. కాగా శంకర్ స్థానిక పత్తిమిల్లులో కూలీపనికి వెళ్లి కుటుంబాన్ని పోస్తున్నాడు. కాగా శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ప్రస్తుతం వృద్ధాప్య దశలో ఉన్న తల్లిదండ్రులు



# క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

## ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



5లో...



15లో...

# దళిత బంధుతో పెరిగిన ఆత్మగౌరవం

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

# ఈ రోడ్డుకు మోక్షమెప్పుడో?

మునగాల మండల కేంద్రం నుండి గణపవరం మీదుగా కీతవారిగూడెం వరకు విస్తరణ పనులు చేపట్టాల్సి ఉండగా నిధులు మంజూరు అయినప్పటికీ మండల కేంద్రంలో పనులు చేపట్టకపోవడంతో రోడ్డుకు మోక్షమెప్పుడని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.



10లో...

# కోరలు చాస్తున్న కాలుష్య భూతం

(మొదటి పేజీ తరువాయి..)

నిబంధనలను గాలికొదిలేసి ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తున్నా పాలకులు, అధికారులు పరిశ్రమల గురించి పట్టించుకోవడం లేదు.

**పరిశ్రమలతో కాలుష్యం..**

పరిశ్రమల పరిధిలో ఉన్న గ్రామీణులు ఆ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. ఫ్యాక్టరీల ద్వారా వెదజల్లే పొగ, దుర్వాసనకు అక్కడ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రజలే కాదు పంటలు సైతం దెబ్బతింటున్నాయి. ఇక్కడ ఏ పంటలు వేసినా బతకవు. దీంతో రైతులు ఏ పంటలుసాగు చేయాలో అర్థంకాక కొన్ని సంవత్సరాలుగా సతమతమవుతున్నారు. ఇక్కడ పరిశ్రమల నుంచి వచ్చే పొగలుమేఘాలను తలపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో వాహనాలు నడిపేందుకు ముందు దారి కనిపించదంటే పొగ కాలుష్యం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**తీవ్ర అనారోగ్య సమస్యల నడుమ ప్రజలు..**

పారిశ్రామిక వాడ సమీపంలో నివసించే గ్రామాల ప్రజలు శ్వాసకోశ, చర్మవ్యాధుల సమస్యలతో సతమతమవుతున్నారు. రసాయన పరిశ్రమలు వ్యర్థ రసాయనాల పదార్థాలు భూముల్లోకి యదేచ్ఛగా వదిలేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు సిమెంట్ పరిశ్రమలు ఒక విధంగా శాపంగామారిందని చెప్పాలి. ప్రమాదకర వ్యర్థాలు బయటకు వదులుతుండటంతో గ్రామీణులు అనారోగ్యాల పాలవుతున్నారు. నిత్యం పొగ వ్యాపించి ఉండటంతో 50 సంవత్సరాలకే కంటి చూపు మందగిస్తుంది. ఇంతలా ఇక్కడ జనజీవనం అస్థవ్యస్తం చేస్తున్న పరిశ్రమలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించారా అంటే అది కూడా లేదు. స్థానికులు ఎవరికీ ఈ పరిశ్రమలలో చెప్పుకోదగ్గ ఉద్యోగాలు లేవు.

**భూమి పైనే రసాయన వ్యర్థాలు ..**

పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాలను చుట్టు పక్కల నివాస ప్రాంతాల మధ్యనుండి తరలిస్తున్న క్రమంలో ఆ వ్యర్థ రసాయనాల వలన భూమి సైతం కాలుష్యం కోరల్లో చిక్కుకుంటుంది. ఈ పరిశ్రమల వలన నుంచి వచ్చే వ్యర్థాలు భూమి లోపలకు సుమారు 50 అడుగుల లోపలకు వేసి పూడ్చాలి. అయితే ప్రజా ప్రతినిధులే ఏజెంట్లుగా మారి పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాన్ని ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి తరలిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యర్థాలు పడిన ప్రాంతంలో పిచ్చిమొక్క కూడా మొలవని పరిస్థితి ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు పరిశ్రమల నిర్వాహకులు వారి పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలను చిన్న కాలువలు చేసి బయటకు వదిలారు. వర్షపునీటిలో కలిస్తే వ్యర్థాలు బయటకు వెళ్లిపోయి వారి పని సులువు అవుతుందనేది పరిశ్రమ యజమానుల భావన.పదీంతో ఆప్రాంతం అంతా రసాయన దుర్వాసన వెదజల్లుతోంది. ఆ దారి గుండా వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక అక్కడకు సమీపంలో నివసించే వారి పరిస్థితి మాటల్లో చెప్పలేనిది. చెరువులో నీరు భూమిలోకి ఇంకి బోరు బావుల నుండి వచ్చే నీరు కూడా కలుషితంగా మారుతుంది. ఈ నీరు తాగి గతంలో మేకలు, గొర్రెలు మృత్యువాత పడిన



సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు వీటి గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

**అధికారులు మేల్కోంటే మంచిది..**

పరిశ్రమలు చిమ్మే విష వాయువుకు ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నారు. భవిష్యత్‌లో దీని ప్రమాద తీవ్రత మరింత ఎక్కువయ్యే సూచనలు కనిపిస్తునాన్నయి. అయినా ప్రభుత్వాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు దీని గురించి పట్టించుకోవడం లేదు. పరిశ్రమ స్థాపన దశలో ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో అధికారులకు, ప్రజలకు ఈ విషయాలన్నింటినీ విన్నవించినప్పటికీ చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు కళ్లు తెరిచి ప్రజల ప్రాణాలను హరించేలా తయారవుతున్న పారిశ్రామిక పరిసర ప్రాంతాల రక్షణపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**పరిశ్రమల్లో నిబంధనలు ఇవే..**

కాలుష్య నియంత్రణ మండలి సూచనల మేరకు పరిశ్రమలను నిర్వహించాల్సి ఉంది. పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలను వారి ప్రాంగణంలో నిలువ చేసి శుద్ధి చేయాలి. ఘన వ్యర్థాలను నిలువచేసి జన సంచారం లేని నివాసాలకు దూరంగా తరలించి సుమారు 50అడుగుల లోతులో వ్యర్థాలను వేసి దానిపై మట్టి వేసి పూడ్చాలి. దీంతో పాటు కాలుష్య నిబంధనలు పాటించాలి. అధికారుల బృందం పర్యటించాలి..

**బాధితులకు అండగా నిలిచి పోరాటం చేస్తాం- వట్టెపు సైదులు**

పరిశ్రమల వలన పర్యావరణం దెబ్బతిని కాలుష్యం ఏర్పడింది. దీంతో పారిశ్రామికవాడ చుట్టు పక్కల ఉన్న గ్రామాలు కాలుష్యం కోరల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. కాలుష్య నియంత్రణ అధికారుల బృందం పర్యటించి నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి. జువారీ, అంజని పరిశ్రమలు కాలుష్య విషాన్ని చిమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. విషవాయువుల వలన చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వింత వ్యాధులబారిన పడుతున్నారు. అధికారులు వీటిపై పరిశీలన చేయాలి లేని పక్షంలో బాధితులకు అండగా నిలిచి పోరాటం చేస్తాం.

**సమస్యలు తెలిసినా పట్టించుకోరు – గంజి హనుమంతరావు**

పరిశ్రమల స్థాపన విషయంలో పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోరు. కాలుష్యం వలన గ్రామాలు నాశనం అవుతున్నా కాలుష్య నియంత్రణ అధికారులు చర్యలు చేపట్టలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకమై ఊరిని వల్లకాడు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో గతంలో ప్రధాన పంటగా ఉన్న పత్తి, మిర్చి, కంది సాగు ఆగిపోయింది. కాలుష్యం వలన దిగుబడి సరిగా రాకపోవడంతోరైతులు పంటలను వేయడం మానివేశారు. రసాయన వ్యర్థాలు పంట పొలాల్లో చేరుతున్నప్పటికీ అధికారులలో చలనం కనిపించడంలేదు.



# మోడి హయాంలోనే వైద్యరంగం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఏయిమ్స్‌లో ఆజాదికి అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ సంజీవినీ, క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ టెలీకాన్సిలెన్సి అందుబాటులోకి వచ్చిందని హెల్త్ సెక్టార్‌లో డిజిటల్ సేవలు వినియోగించడం ద్వారా రోగి సమస్త సమాచారం వైద్యులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో డాక్టర్లు, నర్సులు వాళ్ల కుటుంబాలను వదిలేసి దేశప్రజల కోసం వైద్యసేవలు అందించారని ప్రశంసించారు. వైద్యరంగంలో మోడి హయాంలోనే నూతన సంస్కరణలు వచ్చాయని అన్నారు. గతంలో దేశంలో 45 వేల వైద్య సీట్లు ఉండగా ప్రస్తుతం 97 వైద్య సీట్లకు పెరిగాయన్నారు. గతంలో 300లకుపైగా వైద్య కళాశాలలు ఉండగా మోడి ప్రభుత్వం 600లకు పైగా కళాశాలలు ఏర్పడ్డాయని అన్నారు. సమాజంలో వైద్యుని పాత్ర చాలా గొప్పదని ఒకదేశం అభివృద్ధి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజల ఆరోగ్యంపై ఆదారపడి ఉంటుందన్నారు. పేషెంట్‌వేర్‌ను డిజిటలైజ్ చేయడంలో బీబీనగర్ ఎయిమ్స్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఆరోగ్య సంరక్షణ ద్వారా దేశాన్ని మంరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా వైద్యులు కృషి చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అనేవి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన చొరవ అన్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏయిమ్స్‌లో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో నిధులను విడుదల చేయడంలో జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఇటీవల ప్రధాని మోడిని కలిసి ఏయిమ్స్ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. బీబీనగర్ ఏయిమ్స్‌ను దేశంలోనే నెం.1 చేయాలని ఏయిమ్స్ అధికారులకు కోరారు. గత రెండు సంవత్సరాలుగా అకాడమీ రీసర్చ్ రోగులకు వైద్యసేవలు అందించడంలో ఏయిమ్స్ దూసుకుపోతుందని ఏయిమ్స్ పనితీరును ఆయన అభినందించారు. కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి మాన్సుఖ్ మాండవీయ ముందుగా వైద్య విద్యార్థులు, అద్యాపకులు, నివాసితులతో మాట్లాడారు. అనంతరం ఏయిమ్స్ ఆవరణలో గల రెయింబో పార్కులో మొక్కలు నాటారు. వీరితో పాటు కొత్తగా చేరిన ఎంబిబిఎస్ విద్యార్థులు 101 మూలికా మొక్కలు నాటారు. అనంతరం ఏయిమ్స్ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి ఏయిమ్స్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ బాటియా, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట నీరజ్ అగర్వాల్ పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

(మొదటి పేజీ తరువాయి..)

కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అడవిదేవులపల్లి మండలం ముల్కచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని చింతచెట్టుతండాకు చెందిన మూడావత్ సేవాకు ఏడాది క్రితం వివాహం కాగా అతని భార్య ఇందిర ప్రస్తుతం గర్భిణీ కాగా పాలీష్ బండల పనులు ముగించుకొని ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదం నెలకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులుగౌడ్ తెలిపారు.

# భద్రాచలంను మూడు ముక్కలుగా చేయడం వెనుక అంతర్యం ఏంటి..?

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

భద్రాచలం మండలంలోని ఐదు పంచాయతీలను ఆంధ్రలో విలీనం చేసి అన్యాయం చేసిన పాలకులు మరోసారి భద్రాచలం కేంద్రాన్ని మూడు పంచాయతీలుగా మారుస్తూ అన్యాయానికి పూనుకోవడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భద్రాచలం ప్రజలు మేజర్ ఉమ్మడి గ్రామపంచాయతీగానే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారని, ప్రజల ఆకాంక్షలు విరుద్ధంగా భద్రాచలం కేంద్రాన్ని మూడు ముక్కలు చేయటం సరికాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.45ని తక్షణమే ఉపసంహరించుకొని భద్రాచలంను యదాతదంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విభజనను నిరసిస్తూ సోమవారం జరిగే భద్రాచలం బంద్ సిపిఐ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.

# చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



*సారపాక ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలం తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు అధ్యక్షతన పినపాక నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 21న ఖమ్మంలో జరపిగే నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి చర్చించారు. ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోనే అన్ని మండలాల నుండి అనిన్ర గ్రామాల కార్యకర్తలను అభిమానులను, తెలుగుదేశం పార్టీ శ్రేణులను భారీగా సమీకరించి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శుల అందరికీ సూచించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం బాధ్యులు వట్టం నారాయణ దొర పార్లమెంటరీ కార్యదర్శి వాసిరెడ్డి చలపతిరావు, పార్లమెంటరీ కార్యదర్శి కంచేటి వెంకటేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు ఆకుల పద్మ, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు ఖమరున్నీసా బేగం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రావు, జిల్లా నాయకులు యార్లగడ్డ రాజా, ఐటిసిటిఎన్‌టియుసి అధికార యూనియన్ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ఐటిసి అధికార యూనియన్ టిఎన్టీయూసీ చైర్మన్ గల్లా నాగభూషయ్య, పినపాక మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల అధికార ప్రతినిధి కాకర్ల సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు అంతోటి గురువయ్య, బీసీ సెల్ నాయకులు మామిడాల కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకులు గొల్కొండ సాగర్‌నాయుడు, కృష్ణార్జున, యువత నాయకులు రామకృష్ణ, యువ నాయకుల వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## వేద గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా

*దేవరకొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



పట్టణంలోని డిండి రోడ్డులో తాటి కోల్ ఎక్స్ రోడ్ వద్ద వేద గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, దేవరకొండ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ రెస్టారెంట్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ పట్టణ ప్రజలకు వారి యొక్క అభిరుచులకు అనుగుణంగా వంటకాలను తయారు చేసి ప్రజల అభిమానాన్ని చురగొనాలని పేర్కొన్నారు, ముందుగా రెస్టారెంట్ నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేద గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ దినదిన అభివృద్ధి చెందాలని శాసనమండలి చైర్మన్ ఆకాంక్షించారు. అనంతరం టీటీడీ కళ్యాణ మండపాన్ని నిర్వాహకులు దిడ్డి జగతయ్య తో కలిసి వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన బెజవాడ శేఖర్‌ను పరామర్శించిన కిషన్ నాయక్

*దేవరకొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు నేనావత్ కిషన్ నాయక్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కేతావత్ శ్రీధర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాజా నాయక్, నాగరాజ్ ఉన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

*మద్దిరాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోరంట్ల స్టేజి శివారులో బైకు అదుపుతప్పి వాసా నాగభూషణం అనే వ్యక్తి నిన్నటి రోజు సూర్యాపేట పట్టణ వాస్తవ్యుడు వాసా నాగభూషణం తండ్రి లేట్ రాములు అను అతను రెడ్డి గూడెం గ్రామానికి తన బంధువు దశదినకర్మ నిమిత్తం వచ్చి సాయంత్రం తిరిగి సూర్యాపేటకు బయలుదేరగా బైక్ నెంబర్ టిఎస్ 05 ఈజె 5147 పై వెళ్తుండగా గోరింట్ల స్టేజి శివార్లకు వెళ్ళగా ఎన్‌హెచ్ 365 రోడ్డు మీద రాత్రి 7 గంటల 20 నిమిషాలకు అతివేగంగా నడపగా అదుపు చేయలేక తనంతట తాను కింద పడగా తలకు ఎడమ వైపు కనత భాగంలో బలమైన దెబ్బ తగిలి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతి చెందాడు. మృతుడు రిటైర్డ్ హెడ్మాస్టర్ మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు తన కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదని నరసింగ వెంకన్న అన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

*మద్దిరాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మామిండ్ల మడవ గ్రామానికి చెందిన నజీర్ తండ్రి మదర్ అను వ్యక్తి ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ బియ్యం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్మి లబ్ధి పొందడానికి గాను ప్రభుత్వాన్ని మోసగించి నాలుగు క్వింటాల రేషన్ బియ్యం కొనుగోలు చేసి తన ఇంటి వద్ద నిలువ చేయగా నమ్మదగిన వ్యక్తి సమాచారం మేరకు మద్దిరాల పోలీస్ వారు వెళ్లి అట్టి బియ్యంను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది అని స్థానిక స్థానిక ఎస్సై నర్సింగ వెంకన్న తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన అంజయ్య స్వామి

*రాజపేట డిసెంబర్ 18 ప్రభావతవార్త*



ప్రముఖ ఆధ్యాత్మికవేత్త , కె.పి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్వామి వివేకనంద ఐకాన్ అవార్డ్స్ జాతీయ స్థాయిలో భక్తి సేవ అవార్డు గ్రహీత వంగపల్లి అంజయ్య స్వామి ఖమ్మంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు ఖమ్మంలోని దొరేపల్లి ఫంక్షన్ హాల్లో బెజ్జాల సుకన్య శ్యాంసుందర్ ల ఏకైక పుత్రుడు అయిన అరవిందు కుమార్ మౌనిక ల కళ్యాణ్ ఉత్సవంలో పాల్గొన్నారు వారిని ఆశీర్వదించారు ఈ సందర్భంగా అంజయ్య స్వామిని పెళ్లి పెద్దలు సత్కరించారు ఈ కార్యక్రమంలో రఘునాథపురంకు చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందే శంకర్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, బిజ్జాల రమేష్ ,బిజ్జాల విశ్వనాథం, బిజ్జాల ఈశ్వర్, చట్లపల్లి శ్రీధర్, ఉప్పల రమేష్, వెంకట్ లింగం, ఉప్పల నర్సింలు ,ఉప్పల ప్రభాకర్, బిజ్జాల నగేష్ తదితరులు ఉన్నారు.

## రఘునాథపురంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

*రాజాపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర ఆలయంలో ప్రభాత వేళ ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం తిరుప్పావై పర్వాలు వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో కొనసాగాయి. శ్రీ స్వామివారి గర్భాలయంలో వేంచేపు చేసిన శ్రీ గోదా రంగనాథ స్వామివారిని దివ్య మనోహరంగా అలంకరించిన ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. అమ్మవారిని శ్రీ రంగనాథుని కొలుస్తూ తిరుప్పావై పాశుర పఠనం చేసి కట్టె పొంగలి ప్రసాదాలను నివేదన చేసి అనంతరం భక్తులకు వితరణ చేశారు. మహిళలు భక్తులు అమ్మవారిని కొలుస్తూ పాశుర పఠనం చేసి మంగళ హారతులు సమర్పణ చేస్తూ మంగళ నీరాజనాలు పాడారు మహిళల మంగళ హారతులతో గోవింద నామస్మరణతో ఆలయం లో భక్తులందరూ భక్తి పరవశంతో అమ్మవారి సేవలో తరించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం తో పాటు గౌరాయపల్లి సాదివెల్లి చిన్న గౌరాయపల్లి గ్రామాల నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమవారం గ్రామ సమీపంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

*రాజాపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

రాజాపేట మండలం సోమవారం గ్రామ సమీపంలో ఆదివారం రోజు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రాజు కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ శేఖర్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించగా ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## పాడి రైతు కుటుంబానికి మదర్ డైరీ సాయం

*రాజపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన వాడి రైతు చిందం పోచయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా మదర్ డైరీ నుండి మంజూరి అయిన 5000 రూపాయల ను సొసైటీ నుండి మరో 5000 రూపాయలను మొత్తం పదివేల రూపాయలను ఆదివారం పాల చైర్మన్ రాపోలు అంజిరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో రాజంపేట ఎన్సిసి మేనేజర్ అంబాల రవీందర్ గౌడ్ చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పొన్నెబోయిన జహంగీర్, గడ్డం కుమార్, గుంటి స్వామి, గొడుగు కరుణాకర్, చిగుళ్ల రాములు, గొడుగు చంద్రమ్మ ,రాపోలు వసంత, నీలం అశోక్, చిగుళ్ల బాలయ్య పాడి రైతులు జంగ అంబేద్కర్ డైరీ సూపర్వైజర్ రాములు సెక్రటరీ కొన్నబోయిన యాకూబ్ సిబ్బంది రమేష్ తదితరులున్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన సరుకులతో భోజనం అందించాలి

### ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్



*దేవరకొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు మంచి నాణ్యమైన సరుకులతో పౌష్టికాహారం అందేలా చూడాలని ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ఐసిడిఎస్ అధికారులను హెచ్చరించారు. ఆదివారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు శాఖలు, ప్రజా ప్రతినిధులతో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు, సర్పంచులు సమావేశంలో గ్రామ పంచాయతీల సమస్యల తీరుపై చర్చించే హక్కు ఉందని అట్టి సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కట్ట కొమ్ము తండా సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ట్యాంక్, ప్రభుత్వ భవనాలు నిర్మించుకోవడానికి ముందు తరానికి ప్రభుత్వ స్థలం లేకుండా వాటిని కొందరు కబ్జా చేసి అక్రమంగా ఇండ్లు నిర్మించుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎంపీపీ ఎమ్మార్వో కు తెలపడంతో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరికొంతమంది సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని సభా దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ ఆదేశించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, ఎంపీడీవో ఆర్కే శర్మ, ఎమ్మార్వో రాజు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.


**RIYAN COLLEGE OF EDUCATION**

(Recognized by NCTE, New Delhi & Affiliated to M.G.University, Nalgonda)

Venkatadripalem (Vill), Miryalguda(Mdl), Nalgonda Dist, Telangana State- 508207

**Admission Notification for B-Category (Management) Seats 2022-2023**

**Applications are invited with in a week**

| Mathematics | Physical Science/ Biological Science | Social Studies / English/ Oriental Languages |
|---|---|---|
| 7 | 7 | 11 |

**For More Details : 9246637909**

# పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం

మోతే, ప్రభాతవార్త

పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయమని ఐద్వారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు ఆదివారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో ఈనెల 29 నుండి 30 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హెల్తీ పై మల్టీస్పెషల్టి హాస్పిటల్ సూర్యాపేట వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మల్లు లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ విద్య ,వైద్యం అందించాల్సి న బాధ్యత ప్రబుత్వాలపై ఉందన్నారు. ప్రబుత్వాలు తమ బాధ్యతను విస్మరించటం మూలంగా పేదలకు విద్య, వైద్యం అందరి దాక్షల మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల కు సరైన తిండి లేక పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్తహీనత తో అత్యధిక మంది మహిళలు బాధపడుతున్నారని అన్నారు. ప్రబుత్వ వైద్యం పేదలకు అందకపోవడంతో



ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సి న పరిస్థితి నెలకొందన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో సరి అయిన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సోమత లేక చిన్న వయసులో తను చాలించుకోవలసిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సహాయం చేయాలని ఉద్దేశంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హెల్తి పై మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం 184 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భవిష్యత్తులో కూడా ఉచిత వైద్య శిబిరాలు విరివిరిగా నిర్వహించి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోతే జడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, హెల్తి పై మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ మతకాల చలపతిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, గ్రామ సర్పంచ్ శ్యామలేటి కోటేష్, ఎంపీటీసీ ఎంపిటిసి సంద్ర పద్మ మధు, బి ఆర్ఎస్ మండల నాయకులు కాకి సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొడపంగి ఎలమంచి, బిఆర్ఎస్ యువజన నాయకులు చాట్ల మధు ,గ్రామపంచాయతీ సిబ్బంది పొడపంగి లక్ష్మీనారాయణ, సిపిఎం గ్రామ కార్యదర్శి కునీ చ నీగోపయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమ గాని మల్లయ్య ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు చేగువేరా ,కెవిపిఎస్ మండల నాయకులు బాపనపల్లి నాగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు కోట సుధాకర్ రెడ్డి ,న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు కోట మధుసూదన్ రెడ్డి ,డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన టిఆర్ఎస్ నేతలు



నూతనకల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని అలుగునూరు గ్రామ ఉప సర్పంచ్ పోడేటి ప్రదీప్ శ్రీలత కుమార్తె వివాహ వేడుకలకు మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నేతలు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న వైస్ ఎంపీపీ జెక్కి పరమేశ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ బిఆర్ఎస్ నాయకులు బద్దం ప్రశాంత్ గాజుల తిరుమల్ రావు మల్లయ్య సతీష్ మన్నెం రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

## కాలువలో పడిన బోర్ బండి

ఆత్మకూరు ఎస్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని దీపా నాయక్ తండ వద్ద బోర్ బండి ఎస్సారెస్పీ కాలంలో పడిపోయిన సంఘటన ఆదివారం జరిగింది. సూర్యాపేటకు చెందిన బోర్ బండి ఆదివారం ఉదయం గట్టికల్ కు చెందిన మోరపాక యాదగిరి వ్యవసాయభూమి వద్ద బోరు వేసి తిరిగి వస్తుండగా కాలువ లో ఫల్టీ కొట్టింది. కాలువ వెంట ఉన్న భూమిని ఆక్రమించుకోవడం తో దారి కొద్దిగా ఉండడం కారణం గా బోర్ బండి కాలువ లో ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదం లో ప్రాణనష్టం లేక పోయినప్పటికి బోరు బండి ధ్వంసం అయింది. కాలువకు కేటాయించిన భూమిని ఆక్రమించుకోవడం వలన దారి లేకపోవడం తో పొలానికి వెళ్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని తండా వాసులు తెలిపారు.

## ఘనంగా కోతకాలపు పండుగ ఆరాధన

నాగారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని పనిగిరి గ్రామంలో సిఎస్ఐ చర్చిలో ఆదివారం ఘనంగా కోతకాలపు పండుగ ఆరాధన కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా సంఘ కాపరి రెవ రె బి కర్ణాకర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కోత కాలపు పండుగను మహా వైభవంగా ఆలయాల్లో జరుపు కోవడం శుభ సూచకంగా ఉంటుందన్నారు. ఎంతో అందంగా భూమి పై పండిన ప్రతి పంటతో పాటు అరటి వివిధ పండ్లతో చర్చిలో అందంగా అలంకరించినారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజరు, యాట భాస్కర్, గోరంట్ల లక్ష్మయ్య, గోడి శాల్ల అనిల్, మేడే యాదగిరి, చిలుకూరి కిరణ్, నీరుడు జోసఫ్ కరుణ యువజన సంఘం మహిళ సభ్యులు గోరంట్ల జయమ్మ ముదిగొండ కలమ్మ గొడిశాల కల్పన యాట వసంత పెరమాల్ల మరియ చిలుకూరి శ్వేత సంగెం యాదమ్మ అమిత దామెర పరిమళ చిలుకూరి కృప ఏరు గీత, సంఘ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధంతో ఆత్మహత్య

## వ్యవసాయ బావి వద్ద పురుగు మందు తాగి ఇద్దరు ఆత్మహత్య

ఆత్మకూరు ఎస్, ప్రభాతవార్త

వివాహితతో యువకుడు వివాహేతర సంబంధం కారణంగా వారి ప్రేమ వ్యవహారం బయటికి తెలియడం తో పురుగుల మందు తాగి ఇరువురు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తుమ్మలపెన్ పాడ్ గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. వివాహేతర సంబంధంతో గ్రామానికి చెందిన ఉప్పునూతల లావణ్య 24 చింతపల్లి మహేష్ 21 వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీస్ లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పునూతల గంగరాజు ఆటో డ్రైవర్ కు గత తొమ్మిది ఏండ్ల క్రితం ఖమ్మం జిల్లా కాకరాయి కి చెందిన లావణ్య తో వివాహం అయింది. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు జన్మించారు. ఇదే గ్రామానికి చెందిన చింతపల్లి మహేష్ అనే యువకుడితో గత కొంత కాలంగా లావణ్య తో పరిచయం ఏర్పడి పరిచయం కాస్త వివాహేతర సంబంధంగా మారింది. మహేష్ వ్యవసాయం చేసుకుంటూ ట్రాక్టర్ తోలుకుంటున్నాడు. వారిద్దరూ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఇటీవల లావణ్య భర్త గంగరాజు కు విషయం తెలిసి మీ కుటుంబ సభ్యులకు తెలియజేస్తానని మందలించినట్లు తెలిపారు.ఈ వ్యవహారం పై భర్త కు తెలియడం తో మహేష్ లావణ్య లు శనివారం రాత్రి ఇద్దరు ఇల్లు విడిచి వెళ్లిపోయారు.వారి కుటుంబ సభ్యులు ఉదయం వెతికి ఎక్కడ వారి జాడ తెలియక పోవడం తో లావణ్య భర్త గంగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం పిర్యాదు చేసినట్లు తెలిపారు.పోలీసులు ఇద్దరి మొబైల్ ఫోన్లకు కాల్ చేసినా లిఫ్ట్ చేయక పోవడంతో పోలీస్ లు స్థానికుల సహకారం తో మొబైల్ లొకేషన్ ద్వారా మృతుడు మహేష్ కౌలు చేస్తున్న సోమిరెడ్డి మాధవరెడ్డి వ్యవసాయ భూమి వద్ద కు చేరుకొన్నారు. మహేష్ లావణ్యల మృతదేహాలను గుర్తించారు.పక్కన మోనో పురుగు మందు డబ్బాలు ఉండడం తో పురుగు



మందు తాగి ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చు నని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సర్పంచ్ ఎర్రోజు యల్లాచారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించి నట్లు ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపారు.తల్లిని కోల్పోయిన పిల్లలు వివాహేతర సంబంధంతో ఆత్మహత్య చేసుకున్న లావణ్యకు 7 సంవత్సరాల అమ్మాయి మూడు సంవత్సరాల ఇద్దరు కవల మగ పిల్లలు అనాధలయ్యారు. తుమ్మల పెన్పాడు గ్రామంలో జరిగిన వివాహేతర జంట ఆత్మహత్యలో మృతి చెందిన లావణ్య ముగ్గురు పిల్లలు అతి చిన్న వయసులో తల్లిని కోల్పోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతి పేదవాడు డబల్ బెడ్ రూమ్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

పెన్‌పహాడ్, ప్రభాతవార్త

మండలం చీదేళ్ల గ్రామంలోని 1999 సంవత్సరంలో పేదల కోసం ఇళ్ల స్థలాలు 15 ఎకరాలు 20 కుంటలు కొనుగోలు చేసి నేటికీ 23 సంవత్సరాలు అయింది ఈసారి అయినా పేదల కలలు నెరవేరిన ప్రతి పేదవాడు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తూ ఒకె ఇంట్లో ముగ్గురు నలుగురు కుటుంబాలు కలిసి అదే ఇంట్లో జీవనం సాగిస్తున్నారు స్థలం కొందాం అంటే కుంటకి మూడు నాలుగు లక్షల తక్కువ లేదు కొనే సోమతి లేక అద్దె ఇంట్లో ఉంటున్నారు. అర్హులైన ప్రతి పేదవానికి డబుల్ బెడ్ రూమ్లు ఇళ్ల స్థలాలు పంచి ఇచ్చినట్లయితే ప్రబుత్వానికి పేదవాడు రుణపడి ఉంటాడు. ఈ పదిరోజులు వ్యవధిలోనే అందరూ దరఖాస్తు చేసుకోవాలని కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం పెట్టడం వల్ల సామాన్యుడు అధికారుల దగ్గరికి పోయి తెచ్చుకోవటం ఇబ్బందికరంగా ఉందని ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉంటే చాలని సూచించారు. ఇలాంటికీ రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు అందరు కూడా సహకరించిన ట్లయితే పేదోడు కలలు నెరవేరుతాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుర్రం గోపాల్ రెడ్డి బొమ్మిరెడ్డి గోపి రెడ్డి కొండవీండి రాములు వెన్న వెంకట్ రెడ్డి రెడ్డి నలు గోలు వెంకటరెడ్డి చిన పంగి లచ్చయ్య చిన్నవయ్య పొదిలి వెంకన్న



నలబోలు గోపిరెడ్డి చిన్నపంగి వెంకన్న కొండమీది గోపయ్య రాయిశెట్టి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు టౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఆలేరు పట్టణ కేంద్రంలో 5వ వార్డుకు చెందిన వల్లబోజు బ్రాహ్మచారీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుకున్నా బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు, ఎలగందుల రమేష్ వార్డ్ కౌన్సిలర్ సంగు భూపతి కార్య దర్శులు అయిలి సందీప్, కుడికాల మురళి నాయకులు కమిటీకారి క్రిష్ణ, బందెల సుభాష్,గోకరకొండ శ్రీని వాస్, కటకం వెంకటేష్ పాల్గొన్నారు.



## బాలనాగమ్మ నాటకంతో అలరించిన కళాకారులు



నూతనకల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఎర్రపహాడ్ గ్రామంలో భాగవత కళాకారులు శనివారం రాత్రి బాలనాగమ్మ నాటకాన్ని ప్రదర్శించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. గత 20 సంవత్సరాల క్రితం పల్లెలలో, గ్రామాలలో పురాణ గాధలకు, యక్షగాన, జానపద నృత్యాలను ప్రదర్శించి తెల్లవారులు ప్రదర్శన చేసేవారు. సినిమాలు, టీవీ సీరియల్స్ వచ్చి అన్ని రకాల సినిమాలు, సీరియల్లకు ప్రజలు అతుక్కుపోయారు. మరల జానపద కళాకారులకు మంచి రోజులు వస్తున్నాయనడానికి ఎర్ర పహడ్ కళాకారులు చేస్తున్న కళను నిదర్శనంగా చెప్పుకోవచ్చు. వెనకటిలా జనాలు తండోప తండాలుగా వచ్చి కళాకారుల ప్రదర్శనను చూస్తూ వారికి ప్రేరణ కలిగిస్తు న్నారు అంటే మరల కళాకారులకు పూర్వపు రోజులు వస్తాయనిడంలో సందేహం లేదు. ప్రదర్శనలో గ్రామ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ,శీలం నారాయణ, అనంతుల ఆంజనేయులు,లింగాల సోమయ్య, పసుల మల్లయ్య, లింగాల సతీష్, లింగాల ముత్తిలింగం, ధర్మారపు వెంకన్న, దంతాల వెంకన్న,నూకల ఉప్పలయ్య, కంచనపల్లి వెంకటయ్య, పసుల అవిలయ్య గురువు, పాల్గొన్నారు.

# సమావేశంలో లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం ఏది?

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త*




మండలపరిషత్ సర్వసభ్య సమావేశాలలో లేవనెత్తి చర్చించిన సమస్యలకు అధికారుల జాప్యం కారణంగా చర్చించబడకుండా సమస్యలుగానే మిగిలిపోతున్నాయని పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజులు ఆరోపించారు. ఆదివారం ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన జరిగిన మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి మూడునెలల కొకసారి జరిగే సమావేశాలలో గుర్తించినసమస్యలను పరిష్కరిచడంలో అధికార యంత్రాంగం విఫలమైందని వారు ఆరోపించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల పరిషత్ సమావేశాలలో గుర్తించిన సమస్యలు పరిష్కారం కాకుండా అమలు చేయడంలేదని అన్నారు. పలువురు ఉద్యోగులు సమావేశాలకు రావడంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు నివేదించామని ఎండివో శంకరయ్య సమావేశంలో వెల్లడించారు. పెంచికల్‌దిన్న గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్లకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు బిగించకుండా వదిలివేయడం వల్ల వృధాగా పడి ఉన్నాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేసి అమర్చాలని ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లను మరొక వారం రోజుల్లో అమరుస్తామని విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. రోళ్లవారిగూడెం గ్రామపంచాయితీలో మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్‌లోకి నీరు సరఫరా కాకపోవడంవలన గ్రామంలో మంచినీటి ఎద్దడి నెలకొన్నదని, వెంటనే సమస్యను పరిష్కారం చేయాలనిమండల కోఆప్షన్ సభ్యుడు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సోమారం గ్రామంలో కూడా మంచినీటి సమస్య నెలకొన్నదని పరిష్కరించాలని అన్నారు. కల్లూరు గ్రామంలోని ఎసీ కాలనీలో విద్యుత్‌స్థంభాల కొరత ఉందని, పరిష్కారం చేయాలని సర్పంచ్ పల్లెపంగు నాగరాజు కోరారు. మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని వీటికి మరమ్మతులు చేపట్టాలని పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయినలింగయ్య అన్నారు. చింతకుంట్ల గ్రామంలో 20 సంవత్సరాల క్రితం వివాహమై విడాకులైన మహిళకు ఆసరా పెన్షన్ ఇవ్వడానికి అధికారులు విడాకుల ధృవీకరణ పత్రం కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ గ్రామసర్పంచ్ కొడిదె మనోజ్‌కుమార్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు ఆ మహిళను ఇబ్బందికి గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళ్లూరి

# టిడిపి బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి :ఆర్ఎన్.ప్రసాద్

*చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*



ఈ నెల 21న ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు వేలాదిమంది కార్యకర్తలు తరలి రావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్.ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి మండలకేంద్రంలో జరిగిన టిడిపిముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే 2024లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారని అందులో భాగంగానే ఈనెల 21 న ఖమ్మంలో డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల టిడిపి నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మహా బహిరంగ సభకు టిడిపి పార్టీ జిల్లాల నాయకులు, హాజరై విజయవంతం చేయాలన్నారు.అదే విదంగా నల్లగొండ జిల్లా నుండి వేలాది కార్యకర్తలు, అభిమానులు ఈ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో నేరేడుగొమ్ము టిడిపి మండల అధ్యక్షుడు కోతి అమరేందర్‌రెడ్డి, చందంపేట మండల అధ్యక్షుడు బ్రహ్మాచారి, చింతపల్లి మండల అధ్యక్షుడు వై.రవీందర్‌గౌడ , దేవరకొండ మండల అద్యక్షుడు జి.శ్రీను,పెరికేటి యాదగిరి, డి.శ్రీనివాస్, సిలువేరు జంగయ్య, వస్కుల రాజేష్, కొమ్ము యాదయ్య, రమేష్, కుకుడాల శ్రీను, కె.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ముత్తు

*చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*

తల్లి మరణంతో అనాధలైన ఇరువురు పిల్లలకు ఎవరు దిక్కు లేకపోవడంతో శంషాబాద్‌లోని ఇటీవల ఆత్మహత్య చేసుకొని చనిపోయిన అరుణకు ఇరువురు పిల్లలు ఉన్నారు. సంతోష్‌కుమార్(10) 4వ తరగతి, మేఘన(8) 3వ తరగతి చదవుతున్నారు. తల్లి మరణంతో ఇరువురు పిల్లలు అనాధలయ్యారు. అరుణ అంత్యక్రియలు తల్లిగారిగ్రామమైన మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో పూర్తి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పగడాల కనకయ్యమెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆ కుటుంబాన్ని అక్కునచేర్చుకొని ఇరువురు పిల్లలకు రూ.20వేలను ఆర్థికం సహాయంగా అందజేశారు. భవిష్యత్‌లో చదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను తానే భరిస్తానని ఆకుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ శిరీష, సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, ఎం.కిషన్, జాల గణేష్, పాపయ్య, లక్ష్మణ్, శివలింగం, సదులు, కొండయ్య, గిరి, యాదయ్యతదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుంది

*మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త*



క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ పట్టణం హౌజింగ్‌బోర్డులో సుమారు ఐదెకరాల్లో నిర్మించిన కిల్లయో స్పోర్ట్స్ అరేనా క్రికెట్ స్టేడియం ఆదివారం క్రికెట్ పోటీలను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)తో కలిసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి, క్రమశిక్షణకు దోహదం చేస్తాయన్నారు. యువత చదువుల్లో, క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, కౌన్సిలర్లు జానిపాషా, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, స్టేడియం మేనేజ్‌మెంట్ హర్ష, రామకృష్ణ, పిడికనెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, సీనియర్‌క్రికెట్ క్రీడాకారులు కావలి వెంకన్న, పురం వెంకట్, యర్రమాళ్ల దినేష్, పెదమాం జీవన్, బండ కృష్ణారెడ్డి, మణికుమార్, గౌస్

## రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నాగిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:*



ఈనెల 12వ తేదీ నుంచి 17 వరకు కేరళ రాష్ట్రం త్రినూర్‌లో జరిగిన అఖల భారత కిసాన్ సభ(ఏఐకెఎస్) 35వ మహాసభలో హాలియాకు చెందిన కూన్‌రెడ్డి నాగిరెడ్డిని రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కూన్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఎస్‌ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు రంగాలలో చురుగ్గా పాల్గొంటూ నేడు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికకు సహకరించిన పెద్దలకు, రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా నరేంద్రమోదీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రాజకీయాలకతీతంగా రైతులు రాజీలేని ఉద్యమాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ డే



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:*

జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలోని పెన్షనర్స్ భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో వివిధ మండలాల్లోని పాఠశాలలోని మెరిట్ అయిన 33 మంది విద్యార్థులు 33 వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ పూర్తిగా నగదు రహిత వైద్య సేవలు అన్ని కార్పోరేట్ అస్పత్రులలో అమలు జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పలువురు సీనియర్ పెన్షనర్లు కె. రాంరెడ్డి, పి.నారాయణరెడ్డి, అబ్దుల్‌షరీఫ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యుతలు శ్రీశైలం, యుగందర్‌రెడ్డి, రామలింగం, రంగయ్య, పుల్లారెడ్డి, వెంకటేశం, రామలింగం, లక్ష్మీనాంచరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి సిపిఐ పార్టీ వ్యవస్థాపక వారోత్సవాలు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త*



ఈ నెల 26 నుండి సిపిఐ పార్టీ 98వ వార్షికోత్సవాలను గ్రామ గ్రామాన వీధి వీధినా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మివేస్తుంటే ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తున్నామన్నారు. యువతపాలకులు అవలంబిస్తున్న విధానాల పట్ల ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మతంపేరుతో దేశాన్ని చిన్నాభిన్నం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. సిపిఐ పార్టీ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల,పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షుడు వెంకన్న, అయిల నాగేశ్వరరావు, అంబటి భిక్షం, కటికోల వెంకన్న, అంజయ్య, సోమగాని వెంకటేశ్వర్లు, గొరుగంతం శ్రీను, రావుల ఉపేందర్, కాసోజు వెంకటాచారి, కేశవరెడ్డి,శ్రీరాములు, వెంకటరెడ్డి, పి.వెంకన్న, ఎన్.నర్సమ్మ, రావిరాల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత.

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

ప్రతి మానవుడు ఒత్తిడితో కూడిన జీవన విధానంలో మానసిక ప్రశాంతత కావాలంటే తప్పని సరిగా హాస్యం ఉండాలని యోగాక్లబ్ మిర్యాలగూడ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు ముదిరాజ్‌లు అన్నారు. అదివారం యోగాక్లబ్ గౌరవాధ్యక్షులు సురేష్ జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగాక్లబ్ మిర్యాలగూడ గౌరవ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్, మక్లానాయక్, రాపోలు పరమేష్, బంటు లింగయ్య, భాష్యానాయక్, సురేష్, సురేందర్, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, రామలింగయ్య, నవీన్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, వాసు, రామకృష్ణ, భీమ్లానాయక్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటమార్పిడితో అధిక ప్రయోజనాలు



***చిట్యాల,18డిసెంబర్,ప్రభాతవార్త:***

పంటమార్పిడి విధానంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న స్వచ్ఛ పక్షోత్సవాలలో భాగంగా నిర్వహించే మేరాగావ్, మేరా గౌరవ్‌కార్యక్రమాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్రానికి చెందిన శాస్త్రవేత్తలు ఆదివారం చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి, వాతావారణానికి అనుగుణంగా రైతులు తమ పంట విధానాన్ని మార్చుకోవాలని అనా ్నరు. మండలంలోని రైతుల సౌకర్యార్థం చిట్యాల మున్సిపాలిటీ పరధిలో మోడల్ వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికికృషి చేస్తున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ రైతులకు పంట మార్పిడిచేసుకునే విధానం, దానివల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా అధికదిగుబడులు పొందవచ్చని ఆయన సూచించారు. ఈ ప్రాంత రైతులను పరిశోధనా కేంద్రానికి తీసుకెళ్లి పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తాననితెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అమరేందర్‌రెడ్డి, మనోరంజన్, గోపినాథ్, ఇండోరియా, సర్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు, రైతులు జిట్ట బొందయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, పొన్నం లక్ష్మయ్య, దాసరి నరసింహ, రెముడాల యాదయ్య, చిత్రగంటి ప్రవీణ్, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారుల ముమ్మర తనిఖీలు

**- 42 కాటన్ల అక్రమ మద్యం పట్టివేత**

**- ఐదుగురిపై కేసు నమోదు**

***హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:***

హాలియాలో కల్తీ మద్యం అమ్మకాలపై ఆదివారం జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ చాణిక్య అధ్వర్యంలో పలు బెల్ట్ షాపుల్లో తనిఖీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అక్రమ మద్యం దందా వ్యవహారంలో భాగంగా ఉన్నతాదికారుల అదేశాల మేరనకు జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ చాణిక్య, ఎక్సైజ్ అధికారులు కలిసి హాలియా వైన్స్‌లో కల్తీ మద్యం విక్రయాలపై విచారణ చేపట్టారు. దీంతో అనుముల గ్రామంలో మేకల నాగిరెడ్డి అనే రైతు తోటలో దాచి ఉంచిన 42 కాటన్ల ఐబీ కల్తీ మద్యం పట్టుకున్నారు. హైదరాబద్‌లకు చెందిన గోవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి అనుముల గ్రామంకు





చెందిన రాంరెడ్డి అనే యువకుడికి ఇచ్చాడు. అదే కల్తీ మద్యం రాంరెడ్డి హాఇయాలోని ఓ ప్రైవేటు వైన్స్‌లో పని చేస్తున్న శ్రీకాంత్ అనే వ్యక్తికి ఇవ్వగా దానిని అయన కాంతయ్య బెల్ట్ షాప్ యజమానికి అమ్మాడు. సదర్ బెల్ట్ షాప్ యజమాని వినియోగదారులకు అమ్మాడు. రాష్ట్ర వ్యాప్తంగా కలీన్త మద్యం విక్రయంపై జరుగుతున్న విచారణ భాగంగా హాలియాలో మద్యం విక్రయాలపై రాష్ట్ర ఉన్నత ఎక్సైజ్ అధికారులు స్థానిక ఎక్సైజ్ అదికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో నల్లగొండ ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. సతీష్, సిబ్బంది కల్తీ మద్యం అమ్మకాలపై విచారణ చేపట్టి కల్తీ మద్యం అమ్మకాల్లో ప్రమేయం ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

***మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త***

పట ్టణంలోని రామచంద్రగూడెం వైజంక్షన్ వద ్ద ఎస్ఎస్ఆర్ కనె ్వన ్షన్లో ఆదివారం విద్యానికేతన్ ఉన్నత పాఠశాల 1997-98 విద్యా సంవత్సరం పూర ్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర ్వహించారు. పూర ్వ విద్యార్థులు కలుసుకొని వారి అనుభవాలు, సాధకబాధకాలను, జ్ఞాపకాలను గురు ్త చేసుకున్నారు. పిల ్లల విద్యా ఉద్యోగ విశాలపై ఒకరినొకరు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రహీం, సమీ, ఒరుగంట శ్యామ్‌సుందర్, ఇందిరా, గౌసియాబేగం, విద్యార్థులు ఎండి హబీబ్, మక్బూల్, నాగరాజు, గౌస్, అలీ, యాదగిరి, ఫసి, ప్రదీప్, రెహాన, నీలావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు

***నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త***

మండలంలోని సిరిపురం, నడిగూడెం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని కోదండరామస్వామి ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు కొనసాగుతున్నాయి. వేకువజామున భక్తులు తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించారు. కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎ ంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.



## రహదారిపై గుంతలతో రాకపోకలకు ఇబ్బంది



***నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త***

మండలంలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట నుండి తెల్లబెల్లి, రత్నవరం గ్రామాలకు వెళ్లే రహదారులపై పలు చోట్ల గుంతలు చోటుచేసుకోవడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. గుంతల్లో పక్కనున్న పొలాలకు నీరు ప్రవహిస్తుండడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. గతంలో ప్యాచ్ వర్క్‌లు చేపట్టినప్పటికీ తిరిగి యధాస్థితికి చేరుకున్నాయి. తెలియని వారు గుంతల్లో గుద్దుకుని ప్రమాదాలకు గురయ్యే అవకాశం లేకపోలేదు. రద్దీగా ఉండే రహదారిపై గుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇరుకు రహదారికి తోడు గుంతలు ఉండడంతో ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారు. తెల్లబెల్లి నుండి రత్నవరం గ్రామ రహదారిపై పలుచోట్ల రోడ్డు కోతకు గురైంది. గుంతలు పడ్డాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపినా ఫల్టీ కొట్టడం ఖాయం. నిత్యం ఆయా రహదారుల గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులు స్పందించి రహదారులపై గుంతలను పూడిపించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి



***కేతేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:***

తెలంగాణ ప్రభుత్వంరైతులకు ఇచి ్చన హామిలు నెరవేర్చాలని,,ధరణి పోర్టల్ రద్దు చేయాలని బిజెపి కిసాన్‌మోర్చా జాతీయ నాయకులు, కేరళరాష్ట్ర కిసాన్‌మోర్చా ఇన్చార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు గోపి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మదుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రైతులకు లక్షరూపాయలరుణమాఫి, ఉచిత ఎరువులు ఇస్తానని ఇచ్చిన హామిలు నెరవేర్చాలని అన్నారు. అదేవిదంగా ధరణి రద్దు చేయాలని, ఫసల్ భీమా ,ఆయుష్మాన్ పథకాలుతెలంగాణలో అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్లకు కేంద్రం ఇస్తున్న 2060రూపాయలతో పాటు అదనంగా 5వందలు ఇవ్వాలని, రైతుబంధు కౌలు రైతులకు కూడా ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లాప్రధాన కార్యదర్శి గుడుగుండ్ల సాయన్న, నకిరేకల్ మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, కేతేపల్లి మాజి మండల అధ్యక్షులు చెరుకు రోశయ్య, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, కోశాధికారి ఐతగోని చంద్రశేఖర్ మహిళా మోర్చాఅధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి, కేతేపల్లి బూత్ అధ్యక్షులు విరబోయిన లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన రవీందర్



***కేతేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:***

కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలో గుండెబోయిన చినవీరయ్య వివాహమహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ హాజరై వధూవరులనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చయ్య యాదవ్, జగన్‌యాదవ్, మట ్టపల్లి వీరయ్య, గడ్డం లచ్చయ్య, ఏసుదాను, కొత్తపల్లి గోపి, లింగయ్యయాదవ్, పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి



***త్రిపురారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త***

నల ్లగొండ జిలా ్ల వ్యవసాయ కార్మిక సంఘం 19వ జిలా ్ల మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు అంకెపాక సైదులు అన్నారు. అదివారం విలేకర ్ల సమావేశంలో అ మాట ్లాడుతూ ఈనెల 19, 20 తేదీల ్ల కట్టంగూర్‌లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని అవిష ్కరించారు. ఈ కార్యక్రమంలో ధైద శ్రీను, వల ్లపు వెంకటయ్య, అంకెపాక వెంకన్న, సోమమ్మ, నవనీత, తిరుపతమ్మ, నాగయ్య, ముత ్తమ్మ పాల ్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న ఎవోను సస్పెండ్ చేయాలి

***మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 18 ప్రభాతవార్త***

నల ్లగొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఎవోగా విధులు నిర ్వహిసు ్తన్న జాఫర్ కలెక ్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు పాల ్పడుతున్నారని, తక్షణమే అతనిని ససె ్పండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిలా ్ల కమిటి సభ్యులు మూడావత్ జగన్‌నాయక్ అన్నారు. అదివారం మాట ్లడుతూ జిలా ్ల వ్యాప ్తంగా ఉన్న గిరిజన అశ్రమ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన అశ్రమపాఠశాలలో ఎలాంటి ప్రభుత ్వ నిబంధనలు పాటించకుండా విద్యావాలంటీర ్లను నియమించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అకాష్,

# ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహణపై ఆగ్రహించిన ప్రజా ప్రతినిధులు

**చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల ప్రశ్నల వర్షంతో వాడీ వేడీగా సభ జరిగింది. మండలంలోని ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రుల్లో రోగులకు అందుబాటులో ఉండకుండా వారి సొంతంగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు ఆస్పత్రులపై దృష్టి సారించి ప్రభుత్వ వైద్యంను నీరుగార్చుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస ్పత్రిలో పాము కాటుకు మందు లేకుండా పోయిందని సర్పంచు కాయితి రమేష్‌గౌడ్ ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో అర్హత లేని వారిచే వైద్యం చేయిస్తున్నారని, నిబంధరలకు విరుద్దంగా లింగ నిర్ధారణ పరీక్షలు కూడా చేసు ్తన్నారన్నారు. సభ్యుల ప్రశ్నలపై ఆస్పత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ 12 మంది



వైద్యులు ఉండాల్సిన చోట కేవలం ఐదురుగు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ఆస్పత్రిలో వైద్యుల ఖాళీలను సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజవకర్గ స్థాయిలో వంద పడకల ఆస్పత్రిని చౌటుప్పల్‌లోనే ఏర్పాటు చేయాలని జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ప్రతిపాదన చేయగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మాణం చేశారు. ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తీర్మాణించారు. హైద్రాబాద్‌లో స్థిర నివాసం ఉంటున్న వారి ఓటర్లతో గ్రామాల్లో శాంతియుత వాతావరణం దెబ్బ తింటుందని, బోగస్ ఓట్లను తీసివేయాలని ఎంపిపి వెంకట్‌రెడ్డి తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి సూచించారు. ఓటర్ నమోదులో బిఎల్‌ఓల పనితీరు బాలుగేలని ఎంపిపి అనగా వెంటనే స్పందించిన తహశీల్దార్ ఈ విషయంపై త్వరలోనే బిఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేసి బోగస్ ఓట్ల తొలగింపు చేపడతామన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం పక్కదారి పడుతున్నాయని ఎంపిటిసి శ్రీనివాస్ ఆరోపించారు. అవసరం లేని రేషన్ కార్డులను తొలగించాలన్నారు. మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి రక్షిత నీరు అందడం లేదన్నారు. పైపు లైన్ లీకేజీల రిపేరు గాలికి వదిలేశారని పలువురు సభ్యులు ఆరోపించారు. మండలంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై సభ్యులు ఆగ్రహించారు. మండలానికి సర్వేయర్ లేకపోవండంతో రైతులు టీపన్ కట్టినా సర్వే చేయడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచు బాతరాజు సత్యం ఆరోపించారు. వెంటనే మండలానికి సర్వేయర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సందీప్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, మండల స్థాయి అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# రైతు వేదికల నిర్వహణకు నిధులొచ్చాయ్...

**-ఒక్కో రైతు వేదిక నిర్వహణకు నెలకు రూ. 9 వేలు -ఐదు నెలల నిర్వహణ ఖర్చులు మంజూరు చేసిన ప్రభుత్వం**

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త**

రైతులను సమన్వయపరచి రైతు సమస్యలను పరిష్కరించుకునేందుకు వ్యవసాయశాఖ సేవలను రైతులకు మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చేసింది. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించి వారి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైతు వేదికలను నిర్మించింది. క్షేత్ర స్థాయి సమస్యలను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతుబంధు సంఘాలను ఏర్పాటు చేసి రైతులను భాగస్వామ్యం చేసింది. దీంతో రైతులంతా అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ సంబంధిత సమావేశాలు కార్యక్రమాలను నిర్వహించేందుకు రైతు వేదికలను ఉపయోగించుకోవాల్సి ఉంది. ఇందుకోసం రైతు బంధు మండల భాద్యుడికి ప్రత్యేక గదిని, సామాన్లు సమకూర్చింది. ఆయా కార్యాలయాల్లో విస్తరణాధికారులు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పూట గంటసేపు రైతు వేదికల్లో రైతులకు అందుబాటులో ఉండాలని, అనంతరం క్షేత్ర స్థాయిలో పంటల సందర్శనకు వెళ్లాలనే ఆదేశాలున్నాయి. రైతు వేదికల నిర్వహణకు ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇవ్వకపోవడంతో ఇవి కొంత కాలంగా వినియోగానికి దూరంగా ఉన్నాయి. రైతు వేదికలను సక్రమంగా సద్వినియోగం




చేసుకునేందుకు వాటి నిర్వహణకు నెలకు రూ. 9 వేలు చొప్పున ప్రభుత్వం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయానికి నిధులు మంజూరు చేసింది. దీంతో చిట్యాల మండలంలోని రైతు వేదికలకు నిర్వహణ ఖర్చులకు నిధులు మంజూరైన నేపథ్యంలో ప్రభాతవార్త ప్రతినిధి ప్రత్యేక కథనం.

**నెలకు రూ. 9 వేల చొప్పున విడుదల...**

మండలంలోని మున్సిపాలిటీ, 18 రెవిన్యూ గ్రామాలకు గాను మొత్తం ఐదు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. గుండ్రాంపల్లి, వెలిమనేడు, చిన్నకాపర్తి, ఉరుమడ్ల. చిట్యాల మున్సిపాలిటీలలో ఒక్కో క్లస్టరుగా విభజించారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నెలకు రూ. 9 వేలు చొప్పున గడిచిన ఐదు నెలలకు గాను రూ. 45 వేలను ప్రభుత్వం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయానికి జమ చేసింది. ఈ నిధులను క్లస్టర్ వారీగా విడుదల చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రైతు వేదికల పేరిట బ్యాంకులో పొదుపు ఖాతాలను తెరచి వాటిని ఉన్నతాధికారులకు పంపించారు. ఆ ఖాతాల్లో జమ చేయడానికి అధికారులు విస్తరణాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఇక నుండి వేదికల నిర్వహణ మరింత సమర్ధవంతంగా జరుగుతుందని అనుకుంటున్నారు.

**నిధుల ఖర్చు ఇలా చేయాలి...**

ఈ నిధులను రైతువేదికలకు ఇంటర్నెట్ బిల్లులు, ఊడ్చేవారికి జీతాలు, కరెంట్ బిల్లుల చెల్లింపు వంటి అవసరాలకు వెచ్చించాలి. శాస్త్రవేత్తలతో ముఖా-ముఖి, రైతుల సందర్శన యాత్రలకు సంబంధించిన ఫోటోలు ముద్రణ తదితరాలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి. చిట్యాల**



ఒక్కో రైతువేదిక నిర్వహణకు రూ. 45 వేలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరుతో రైతు వేదికలు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహించేందుకు విస్తరణాధికారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి వివరాలను ఉన్నతాధికారులకు పంపించాం. రెండు, మూడు రోజుల్లో ఖాతాల్లో పడనున్నాయి. వీటిని నిబంధనల మేరకు ఖర్చు చేస్తాం.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో 1-10-2019 నుండి 31-3-2022 వరకు చేపట్టిన పనులను 13వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ జె. రమేష్ ఆధ్వర్యంలో బిఆర్పీ కె. ముత ్తయ్య సమక్షంలో తనిఖీ బృందం ఈ నెల 13 నుండి నాలుగు రోజుల పాటు గ్రామంలో జరిగిన పననులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభలో వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 90 రకాల ఉపాధి హామీ పనులు చేపట్టారని, వీటికి మొత్తం రూ.ప 75,14,098 ఖర్చు చేశారని, ఇందులో కూలీలు ఖర్చులు గాను రూ. 59,61,452, సామాగ్రికి రూ. 15,52,646 ఖర్చు చేసినట్లు వివరించారు. గ్రామంలోని రైతులు, కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా సర్పంచ్



కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరగడం వల్ల కూలీలు వలసలు పోకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ కెవి రమణ, విలేజ్ రిసోర్స్‌పర్సన్స్ అనూష, లక్ష్మీప్రసన్న, శ్రావణి, మేట్లు, కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే



**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త**

చింతపల్లి మండలంలోని గొడకొండ్ల గ్రామంలో ఎస్‌విఆర్ గార్డెన్‌లో చింతపల్లి పిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న నర్సింహగౌడ్, అదేవిధంగా హైద్రాబాద్‌లోని వేదఫంక్షన్‌హాల్‌లో జరిగిన మర్రిగూడ మండల ఎంపిపి మో హన్‌రెడ్డి కూతురు వివాహానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందకుమార్, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులుకంకణా ల వెంకటరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మల్లోజు జగనాచారి, కాశగా యాద గిరి, మామిడి పరమేష్, బి.పులిరాజ్‌గౌడ్, శ్రీనివాసచారి, సురిగి జంగయ్యగౌడ్, హరిప్రసాద్, పోలె నరేష్, ఆకు తోట నర్సింహ తదితరులున్నారు.

## సమస్యలు పరిష్కరించని డిఈవోను సస్పెండ్ చేయాలి




**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త**

చింతపల్లి మండలంలో గల స్థానిక కస్తూరి బాగాంధీ పాఠశాలలో జరుగుతున్న సమస ్యలపై స ్పందించని జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వల ్లభనేని అంజనేయులు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్‌నాయక్, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎండి.కదీర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం చింతపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చింతపల్లి కస్తూరిబా బాలికల పాఠశాలతీరు ప్రశాంత వాతావరణంలో సాగాల్సిన పాఠశాలలో విద్యా ర్థులు పలు సమ స్యలు ఎదుర్కొంటున్నారని, పాఠశాల ఇంఛార్జ్‌గాఉన్న ఉపాధ్యాయురాలు విద్యార్థుల పట్ల అసభ ్య పదజాలంతో తిడుతూ మానసిక క్షోభకు గురి చేస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఉపాధ్యాయలు విద్యార్థుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు సమస్యను విద్యాశాఖాధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలో నిర్ల క్ష్యం వహిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న సమస్యల ప ట్ల జిల్లా అధికారులు స్పందించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఇంఛార్జ్‌గా ఉన్నఎస్ వోను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీరి వెంట ఏఐఎస్‌ఎఫ్ ఆర్గనైజి ంగ్ కార్యదర్శి షేక్ షంషుద్దీన్, వట్టికోట శ్రీకాంత్, నర్సింహ తదితరులున్నారు.

## సీఎం కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష



**చిట్యాల రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్రానికి, దేశానికి ఎప్పటికైనా సీఎం కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, గులాబి జెండాయే కొండంత అండగా ఉంటుందని ప్రజలంతా విశ్వసిస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామ కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్ వీరమల్ల గోపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమల్ల దయాకర్, బిజెసి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు వడ్డేపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు కారింగు సంపత్‌కుమార్, పొలిమెర వెంకటయ్య, కోడి చిరంజీవి, జీవన్‌లతో పాటు మరికొందరు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వంలోనే నియోజకవర్గం, రాష్ట్రం, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు.

## ఐదో రోజుకు చేరిన హమాలీల
# నిరవధిక దీక్షలు

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప
# భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం డా॥అవ్వారి శ్రీనివాస ప్రసాద్ తన తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు స్వర్గీయ అవ్వారి బాలయ్య జ్ఞాపకార్థం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, డా॥సుమన్ కల్యాన్, డా॥కాటం రాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, మలిగె శ్రీను, జెల్లా మురళి, సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, ఆలె నాగరాజు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 37వ రోజు అమృతం వెంకటేశం-లక్ష్మీల దంపతుల కుమారుడు అమృతం మహేష్-మమతల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశంచారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంచుకోవాలి

*కొండమల్లేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన అలవరుచుకోవాలని గురుస్వామి ఇచట్టెడిప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీచంద్రమౌళీశ్వరదేవాలయంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి వేశారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులు అయ్యప్ప స్వామిని భక్తి శ్రద్ధలతో కొలిచి అయ్యప్పస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. ప్రతి ఒక్కరూ న్యాయం, ధర్మం పాటించాలని,భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి స్వామి, అశోక్ స్వామి, గోవర్ధన్ రెడ్డి స్వామి,తదితరు స్వాములు ఉన్నారు.

## యువతకు విద్య, ఉపాధి కల్పించాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నిరంతరం నిరుద్యోగ యువతీ యువకులు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సంఘం డివైఎఫ్ఐ అని, అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అందరికీ విద్య, ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పరిశ్రమలు స్థాపించేటప్పుడు స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి తరువాత స్థానికేతరులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని లేని పక్షంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ ఉపాధ్యక్షుడు దేశబోయిన నర్సింహా, మండల అధ్యక్షుడు పంది నరేష్, నాయకులు ఆరూరి పవన్, చందు, ప్రణీత్ పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసి సిబ్బంది

*కొండమల్లేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి ఆర్‌టిసి బస్‌స్టేషన్‌లో ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగును తిరిగి వారికి అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు ఆర్టీసి సిబ్బంది.వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాచర్లకు చెందిన మహిళ రమావత్ మంగి కొండమల్లేపల్లి ఆర్టీసి బస్ స్టేషన్ కూల్‌డ్రింక్ షాపు ముందు పిల్లర్‌పై బ్యాగ్‌పెట్టి షాపు యజమాని ఫోన్ తీసుకుని తమ బంధువులకు ఫోన్‌లో మాట్లాడి తిరిగిఫోన్ షాపు యజమనికి ఇచ్చి తొందరలో తనబ్యాగ్ మరిచిపోయి మాచర్ల బస్సు ఎక్కివెళ్లిపోయింది. దీంతో షాపు యజమాని ఆ బ్యాగును చూసి ఆర్‌టిసి సిబ్బందికి తెలపడంతో ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ సైదులు ఆబ్యాగును బద్రపరి చారు.షాపు యజమాని ఫోన్‌నుండి మంగి ఫోన్‌చేసిన నెంబర్‌కు కాల్ చేసి విషయం తెలపడంతో, ఆ విషయం అతను మంగికి తెలిపారు.వెంటనే బాధిత మహిళ కొండమల్లేపల్లికి వచ్చి అధికారులకు తెలపడంతో అక్కడే ఉన్న ఆర్టీసి అసిస్టెంట్‌మేనేజర్ సైదులు,సిబ్బంది బ్యాగులో ఉన్న ఆధారాల ప్రకారం బాదిత మహిళ మంగికి బ్యాగును అప్పగించారు.కాగా బ్యాగులో 2లక్షలకుపైగా విలువ చేసే బంగారం,వెండి ఆభరణాలు ఉన్నాయని తెలిపారు.నిజాయితీతో తన బ్యాగు అందించిన ఆర్టీసి సబ్బంది,కూల్‌డ్రింక్ షాపు యజమానికి మంగి కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కంట్రోలర్ సత్యనారాయణ, జబ్బు యాదయ్య, ఊలే నరేష్,నర్సింహా, శివ తదితరులు ఉన్నారు.

## గాంధిజీ పాఠశాలలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

*చండూరుటౌన్,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటిలో గల గాంధిజీ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఆదివారంఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బ్రహ్మశ్రీ సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పడిపూజాకార్యక్రమంలో కోడి గిరిబాబుస్వామి,దోటి వెంకన్న స్వామి,అనంత చంద్రశేఖర్, సరికొండ వెంకన్న,పన్నాల లింగయ్య యాదవ్ గురుస్వామి,కట్ట అంజయ్య, బొమ్మరగొని వెంకటేశం,నల్ల శ్రీకాంత్,మాదగోని శ్రీనివాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చండూరులో జనసేన
# నాయకుల సమావేశం

*చండూరుటౌన్,18,డిసెంబర్,ప్రభాతవార్త:*



జనసేన పార్టీ చండూరు మండల కేంద్రంలో ముఖ్యనాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కోఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి విచ్చేసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సంర్భంగా స్థానిక మండల సమస్యలను అడిగి తెలుసుకన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులకరం చంద్రకాంత్, పిట్టల వేణు, కరింగు శేఖర్,బొమ్మకంటి ప్రసాద్,చిలకరాజు శివ, సిరసవాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# శబరికొండపై మార్మోగిన అయ్యప్ప మహా పడిపూజ

**- పలువురు ప్రముఖులు హాజరు**

*చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల కృష్ణా రిజర్వాయర్ సమీపంలో గత 20 సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన శబరికొండ అయ య్యప ్పస్వామి దేవాలయ ఆవరణలో 16వ మండల మహాపడిపూజ కార్యక్రమం వేలాది మంది భక్తుల నడుమ 18 మెట్ల పడిపూజ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా అయ య్యప్ప భక్తులుకన్నుల పండు వగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 4 గంటలకు గణపతిహోమం , 9 గంటలకు గణపతిపూజ, అనం తరం సుబ్రహ్మణ్యస్వామి పూజ, 10 గంటలకు మహాలక్ష్మిదేవి కుంకుమార్చన, అనంతరం అయ య్యప్పస్వామి వారికి అభిషేకం, తదనంతరం అష్టాదశ దేవతల కలశస్థాపన, సహస్రనామార్చన, స్వామివారికి నైవేద్య కార్యక్రమాలతో ఈ మహాపడి పూజ కార్య క్రమంను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు గ్రామంలో ర థో త్సవం, స్వామివారి ఊరేగింపు కార్యక్ర మంను భక్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిఏటా నిర్వహించే మండల మహాపడి పూజ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది అయ్యప్ప భక్తులు హాజరై భక్తి శ్రద్ధల తో పూజా కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ మహాపడిపూజ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, టిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కంకణాల వెంకటరెడ్డి మహాపడి పూజకు హాజరై స్వామివారికి అభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావం,దైవచింత న కలిగి ఉండాలని, 41 రోజులు అయ య్యప్పస్వాములు దీక్షలో పాల్గొనడం హిందు సంస్కృతి సాంప్రదాయాలకు వే లాది మంది భక్తులు అయ య్యప్ప మాలధారణ చేసి శబరికి వెళ్లి దైవాన్ని దర్శించుకోవడం, ఎంతో నిబద్ధత కలిగిఉం డి, మాలధారణ ధరించడం సాధ్యం కాదని పేర్కొనా న్నరు. ప్రతి ఒక్కరు భక్తిభావంతో హరిహర క్షేత్రానికి వెళ్లి దైవ దర్శనం చేసుకొని క్షేమంగా తిరిగి రావాలన్నారు.శబరి కొండకు వచ్చిన అయ్యప్పస్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో అఖిల భారత అయ య్యప్పసేవా సమితి రాష్ట్ర కమిటి సభ్య లు ఫణిగిరి గోవర్దన గురుస్వామి, అ క్రమ్ యాదవ్‌గురుస్వామి, ప్రేమానందం గురుస్వామి, గురుస్వాములు మట్ట యాదయ్య గురుస్వామి, జగతయ్యగురుస్వామి, జగనాచారి గురుస్వామి, జగదీష్ గురుస్వామి, ప్రవీణ్‌గురుస్వామి, వెంకటేశ్వరస్వామి గుడి చైర్మన్ మల్లోజు జగనాచారి, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ కాశగోని యాదయ్య, సర్పం చ్ కొండూరు శ్రీదేవి, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ వీరితో పాటు భక్తులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు సబ్సిడి లోన్స్ ఓటుబ్యాంకే

*భువనగిరి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*
యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు సబ్సిడి లోన్స్ ప్రకటన చేసిన సమస్యపై పత్రికా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సబ్సిడి లోన్స్ 5000 మందికి 50 కోట్ల నిధులతో రాష్ట్రంలో ఉన్న మైనార్టీలకు ఇవ్వడం జరుగుతుందని ప్రకటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటుందని విమర్శించారు. అందువల్లనే రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 50 కోట్ల నిధులు మంజూరు చేస్తామని మాయమాటలు చెబుతున్నారని అన్నారు. కేవలం ఇది కాలయాపనే అని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి 1000 మంది మైనార్టీ నిరుద్యోగులకు మైనార్టీ కార్పోరేషన్ ద్వారా బ్యాంకుకు సంబంధం లేకుండా వెంటనే మంజూరు చేయాలన్నారు. 2022-23 సంవత్సరానికి గాను 5000 కోట్లు మంజూరు చేయాలని, భువనగిరి జిల్లాకు 30 యునిట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు షెక్ మజార్, తెలంగాణ కాంగ్రెస్ కమిటి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫియుద్దిన్ గోరి, మాజి జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మహ్మద్ షరీష్, పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎస్‌వి హుస్సెన్, రేవంత్‌రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహ్మద్ నజీర్, ప్రధాన కార్యదర్శి బురాన్, సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఖరీర్, సాజిద్, బురానుద్దిన్, మహ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎల్ఎన్ఎస్ విద్యార్థుల ప్రతిభ

*భువనగిరి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*
మహాత్మా గాంధి విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర్‌కళాశాల క్రీడా పోటీల్లో స్థానిక లక్ష్మీనర్సింహస్వామి కళాశాల క్రీడాకారులు పలు పథకాలను, బహుమతులు గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూడో మరియు 10 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ రేస్, వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చి పలు మెడల్స్ సాధించినట్లు వీరు పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి జూడో పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. 10 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ రేస్‌లో జి.సునీల్, సైనిక్ కుమార్ ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించడం జరిగిందని జాతీయ స్థాయిలో జరుగు అంతర్ విద్యాలయ పోటీలకు అర్హత పొందడం అభినందనీయం అన్నారు. అథ్లెటిక్ పోటీల్లో ఆరు బంగారు పథకాలు, రెండు రజత పథకాలు, ఒక కాంస్య పథకం సాధించడం జరిగిందని, ఇందులో మహేష్, అనీల్, సునీల్ జాతీయ స్థాయి అంతర్‌కళాశాల పోటీలకు అర్హత పొందారు. గెలుపొందిన క్రీడాకారులను కళాశాల గౌరవ కార్యదర్శి ఆర్.సుఖేష్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పాండురంగంలను ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాస్ అభినందిస్తూ ప్రతీ సంవత్సరం కళాశాలకు చెందిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ క్రీడాకారులు కళాశాల స్వర్ణోత్సవ సమయంలో పథాకాలు సాధించి వన్నె తెచ్చారని అభినందించారు. ఇట్టి అభినంద కార్యక్రమానికి ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ బి.జగన్నాధ్, పి.బాల్‌రెడ్డి, ఎన్.సత్యనారాయణ, సుద, లక్ష్మి, లత, సునిత, లింగమూర్తి, సుమలత, శశికిరణ్, శివనాగేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరగాలి

*గుండాల, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*
ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలని ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం అన్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో పీపుల్ ఫర్ ఇండియా సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన అనేక మంది విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాల్లో రాణిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు సమాజం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఇతరులకు ఎంఏ రహీం ఆదర్శప్రాయంగా నిలిచారని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి, ఎస్ఎంసి చైర్మన్ పోలెపాక ఉప్పలయ్య, ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, ఉపాధ్యాయులు చంద్రయ్య, వెంకటరాంరెడ్డి, విద్యాసాగర్, రమాదేవి, శ్రీను, సంధ్యారాణి, సౌజన్య, పూర్వపు విద్యార్థులు మొగిలిపాక రవి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడపర్తి సర్పంచ్‌కు కరోనా వారియర్స్ అవార్డు

*భువనగిరి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిని సందరి ్శంచడానికి వచ్చిన కేంద్ర మంత్రి ఏయిమ్స్‌లోని మౌళిక సదుపాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డికి ది లీడర్ పేజ్ సంస్థ ఆధ్వర్యంలో కరోనా మహమ్మారి విస్తరిస్తున్న కష్టకాలంలో పేదప్రజలకు ఇంట్లో నుండి బయటికి రాలేని పరిస్థితుల్లో గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి నిత్యవసర సరుకులు, కూరగాయాలు, మాస్కులు, శానిటైజర్లు, రేషన్‌లు పేద ప్రజలకు అందజేసిన అతని సేవలను ది లీడర్ పేజ్ వారు గుర్తించి కేంద్రమంత్రి మాన్సుఖ్ మాండవీయ మరియు ఎంపి కోమటిరెడ్డి చేతులమీదుగా కరోనా వారియర్‌గా, కరోనా యోధునిగా సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమం ది లీడర్ పేజ్ యాజమాన్యం నిర్వహకులు బొల్లు నర్సింహయాదవ్ మంత్రిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉచిత వైద్య శిబిరం

*భువనగిరి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*



పట్టణంలోని 18వ వార్డులో గల ఆర్‌బి నగర్, సంజీవనగర్ పరిసర ప్రాంత ప్రజలకు 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడల ప్రవీన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ నాయకులు మాట్లాడుతూ ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి.మజార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి, ఎన్ఎస్‌యుఐ జాతీయ ప్రతినిధి ఎదమ పవన్, ఎంఎస్ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నోముల తరుణ్, మాజి కౌన్సిలర్ కుక్కదూగు సోమయ్య, ఫ్రెడ్స్ యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి.ఆసిఫ్, చొల్లేటి వీరనాగేందర్, డాక్టర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎలిమినేటి

*భువనగిరి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*



జిల్లా గ్రంథాలయ కమిటి చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ సోదరుడు మాజి సర్పంచ్ జడల ఆనంద్ గౌడ్ మృతిచెందగా ఆదివారం నిర్వహించిన సంతాపసభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అరి ్పంచారు. ఈ కార్యక్రమంలో దొప్ప వెంకటేష్, యాట కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బొల్లెపలి ్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గోద వెంకటేష్ గౌడ్, గోద సంపత్‌కుమార్‌ల మాతృమూర్తి సంతాప సభలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులను పరామరి ్శంచారు. ఈ కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి మోడెపు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కాసుల నర్సింహా గౌడ్, కొండూరు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ఎల్ఓసి చెక్కు అందజేత

*భువనగిరి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :*



మండలంలోని చీమలకొండూర్ గ్రామానికి చెందిన దప్పు శివకుమార్ అనారోగ్య కారణాలతో ఎల్ఓసి చెక్కుకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసి చెక్కును బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజి సర ్పంచ్ జిలుగు సతీష్ పవన్ చేతులమీదుగా దప్పు శివకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో చెక్కు మంజూరు అయ్యిందని సద్వినియోగం చేసుకోవాలని నిత్యం పేదప్రజలకు అండగా ఎమ్మెల్యే ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర్ల జహంగీర్, రామయ్య, భూమయ్య, చంద్రయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లను దరఖాస్తుల నమోదు

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్‌బెడ్‌రూం ఇండ్లు ్పంపిణీలో భాగంగా పోచంపల్లి మండల కేంద్రంలో 122 పడక గదుల ఇండ్ల కేటాయింపులకు అర్హత కలిగిన వారు మీసేవలో ఈ నెల 19 నుండి 27వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిలా ్ల కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఆహార భద్రత కార్డు కలిగినవారు, ఇండ్లులేని పేదవారు, గుడిసెల్లో నివాసం ఉండేవారు, అద్దెరూముల్లో ఉన ్నవారు ఆదార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పూర్తి వివరాలతో పూర్తిచేసి సంబందిత దృవపత్రాలు జతపర్చాలని ఆమె తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

*మోటకొండూర్, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని చాడ గ్రామానికి చెందిన మంగ అండాలు అనారోగ్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె ఆస్పత్రి ఖర్చుల నిమిత ్తం మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సహకారంతో రూ.35,500 మంజూరు కాగా బిఆర్ఎస్ యువజన నాయకులు నవీన్‌గౌడ్ ఆద్వర్యంలో ఆదివారం కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్గ ఎట్టమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు పబ్బతి శ్రీధర్‌రెడ్డి, నరేష్ గౌడ్, వెంకటేశ్, నవీన్, చంద్రయ్య, శ్రీణు, మహమూద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మిత్రులకు ఆర్థిక చేయుత



*వలిగొండ, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

మండలంలోని సంగెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1999-2000 బ్యాట్చ్‌కు చెందిన విద్యార్థులు గంగాపురం వెంకటేశం, వంకమామిడి కలమ్మలు ఆర్థిక ఇబ ్బందుల్లో ఉండగా ఇరువురికి రూ.55 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో గోగు లింగం, లింగారెడ్డి, బాతరాజు లింగస్వామి, దనరాజ్, రమేష్, బోయ శంకర్, ఖదీర్, శివశంకర్, పూలమ్మ, దనమ్మ, సంతోష, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వారియర్‌గా మురళికి గుర్తింపు



*బీబీనగర్, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

మండలంలోని జైనపల్లి గ్రామానికి నక్కిర్త మురళికి ది లీడర్స్ పేజ్ సంస్థ గుర్తించి కరోనా వారియర్‌గా దృవీకరణ పత్రాన్ని ఆదివారం అందజేశారు. నక్కిర్త మురళి కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు, మాస్కులు, శానిటైజర్లు పంచడంతో పాటు చెక్‌ఫోస్టులు పెట్టి కరోనా వ్యాప్తిచెందకుండా కృషి చేసిన నేపద్యంలో ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జింక బాస్కర్, మైలారం మహేష్, సోంసురేష్, మొరిగాడి బాస్కర్, ఎనిజర్ల శివ, నక్కిర్తి నర్సి ంగ్‌రావు, మొరిగాడి రాజేశ్, తుమ్మేటి సురేష్, జల్ల దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*



ఇటీవల గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలో చనిపోయిన రావుల మల్లేశం కుటుంబానికి పెద్దపడిశాల డెవలప్మెంట్ ఫోరం సభ్యులు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ అధ్యక్షులు కేశవులు మాట్లాడుతూ పిల్లల చదువును భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ప్రధాన కార్యదరి ్శ కొండల్‌రావు, ఉపసర ్పంచ్ బందెల ప్రమోద్, నాయకులు నత్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రత్యేక పూజలు



*గుండాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

గుండాల మండలం సుద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, సుద్దాల గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్షను కెసిఆర్ దృష్టికి తీసుకుపోయి సానుకూల స్పందన వచ్చేలా చూడాలన్నారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ సుద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేలా చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సర్పంచ్ బండారి సంధ్య శ్రీనివాస్, నాయకులు బత్తిని అయిలయ్య, గూడ మదుసూదన్ గౌడ్, దంతూరి మల్లయ్య, యామగాని గోపాల్, ఎగమాటి జగన్‌మోహన్‌రెడ్డి, బత్తిని నర్సమ్మ, అండెం వెంకట్‌రెడ్డి, మిరియాల కుమార్, బుర్ర పరందాములు, కుశలవరెడ్డి, యాదిరెడ్డి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటికి సోర్స్‌గ్రాస్ హాకి టోర్నమెంట్



*భువనగిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాకి వన్‌డే టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఓవైసి ఖాద్రి ఆద్వర్యంలో నిర్వహించారు. వివిద జిల్లా నుండి, భువనగిరి పలు పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు విద్యతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని సూచించారు. ముఖ్య అతిథిగా మందడి ఉపెందర్‌రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా గ్రాస్ రోట్ హాకి ప్రమోషన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమ్రాన్ ఆజాద్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్నర్‌వీల్ అద్యక్షులు లావణ్య, జావెద్ ఖాద్రి, అఫ్జల్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి మాండవీయకు ఘన స్వాగతం

*భువనగిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*



బీబీనగర్ ఏయిమ్స్‌ను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి మన్సుఖ్ మాండవీయను యాదాద్రి భువనగిరి భారతీయ జనతాపార్టీ జిల్లా అద్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు ఆద్వర్యంలో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి ప్రసాదాన్ని అందజేశారు. అలాగే బొకేలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్త, కౌన్సిలర్ రత్నపురం బల్‌రాం, ఎస్సిసెల్ అద్యక్షులు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీలో యువకులకు అధిక ప్రాదాన్యతనిచ్చి యువజన కాంగ్రెస్ బలోపేతం చేయాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తీ అన్నారు. ఆదివారం పోచంపల్లి పురపాలక కేంద్రంలో భారత్ జోడో బూత్ జోడో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బూత్‌కు ఐదుగురు సభ్యుల చొప్పున సుమారు 200 మందిని యువజన కాంగ్రెస్‌లో నమోదు చేయించాలన్నారు. బూత్ మెంబర్స్‌గా నమోదైనవారికి రానున్న కాలంలో సర ్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ తదితర ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులౌతారన్నారు. పార్టీ పథవుల్లో బూత్ సభ్యులే ప్రామానికం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మక్తాల నర్సింహ, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చేరాల సుదీర్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు చింతకుంట కృష్ణారెడ్డి, సామల సుధాకర్, మచ్చ శేఖర్, మునుకుంట్ల లక్ష్మణ్, తంగళ్ల మల్లేశ్, జింకల జయసూర్య, వంగూరి బాలకృష్ణ, జక్క వెంకటేశ్, నవీన్, శివ, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహణపై ఆగ్రహించిన ప్రజా ప్రతినిధులు

## వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మండల సభ తీర్మాణం

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల ప్రశ్నల వర్షంతో వాడీ వేడీగా సభ జరిగింది. మండలంలోని ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రుల్లో రోగులకు అందుబాటులో ఉండకుండా వారి సొంతంగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు ఆస్పత్రులపై దృష్టి సారించి ప్రభుత్వ వైద్యంను నీరుగార్చుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస ్పత్రిలో పాము కాటుకు మందు లేకుండా పోయిందని సర్పంచు కాయితి రమేష్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో అర్హత లేని వారిచే వైద్యం చేయిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారన్నారు. సభ్యుల ప్రశ్నలపై ఆస్పత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ 12 మంది వైద్యులు ఉండాల్సిన చోట కేవలం ఐదురుగు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ఆస్పత్రిలో వైద్యుల ఖాళీలను సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ స్థాయిలో వంద పడకల ఆస్పత్రిని చౌటుప్పల్‌లోనే ఏర్పాటు చేయాలని జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ప్రతిపాదన చేయగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మాణం చేశారు. ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తీర్మాణించారు. హైద్రాబాద్‌లో స్థిర నివాసం ఉంటున్న వారి ఓటర్లతో గ్రామాల్లో శాంతియుత వాతావరణం దెబ్బ తింటుందని, బోగస్ ఓట్లను తీసివేయాలని ఎంపిపి వెంకట్‌రెడ్డి తహశీల్దార్ వల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి సూచించారు. ఓటర్ నమోదులో బిఎల్‌ఓల పనితీరు బాలుగేలని ఎంపిపి అనగా వెంటనే స్పందించిన తహశీల్దార్ ఈ విషయంపై త్వరలోనే బిఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేసి బోగస్ ఓట్ల తొలగింపు చేపడతామన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం పక్కదారి పడుతున్నాయని ఎంపిటిసి శ్రీనివాస్ ఆరోపించారు. అవసరం లేని రేషన్ కార్డులను తొలగించాలన్నారు. మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి రక్షిత నీరు అందడం లేదన్నారు. పైపు లైన్ లీకేజిల రిపేరు గాలికి వదిలేశారని పలువురు సభ్యులు ఆరోపించారు. మండలంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై




సభ్యులు ఆగ్రహించారు. మండలానికి సర్వేయర్ లేకపోవడంతో రైతులు టీపన్ కట్టినా సర్వే చేయడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచు బాతరాజు సత్యం ఆరోపించారు. వెంటనే మండలానికి సర్వేయర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సందీప్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, మండల స్థాయి అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# నగదు బదిలీ అమలు చేయాలి

*తిరుమలగిరి డిసెంబర్ 18 ప్రభాతవార్త*



ప్రభుత్వం గొ ర్రెల, మేకల పెంపకందారులకు నగదు బదిలీ కార్యక్రమాన్ని తక్షణమే అమలు చేయాలని జిఎంపిఎస్‌జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునుగోడుఎన్నికల ముందు లబ్దిదారుల ఖాతాలో నగదు బదిలీ చేసి ఎన్నికలు అయిపోయిన తర్వాత వారి అకౌంట్‌లో ఉన్నడబ్బులను నిలిపివేయడం సరైందికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,50,000 మంది లబ్దిదారులు రెండవ విడత నగదు బదిలీ కోసం గొల్లకురుమలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. దళితబంధులాగా అర్హులైన యాదవులందరికీ రూ.5 లక్షలు డిడి లేదా వారి అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి యాదవునికి నెలకు రూ.5వేల పెన్షన్‌తోపాటు యాదవ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఆయన వెంట లింగయ్య, వీరబోయిన లింగయ్య, రాములు, శ్రీను, మల్లయ్య, లింగమల్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

*తిరుమలగిరి డిసెంబర్ 18 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డులో లొడంగి శిరీష్‌యాదవ్ మనీషా నూతన వధూవరులను బిఆర్ఎస్‌యు యువజన విభాగం రాష్ట్ర నాయకులు చాగంటి రాములు హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నాయకులు పల్లెబోయిన లక్ష్మయ్య, యాదగిరి, సోమల్లు, చాగంటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో రోజుకు చేరిన హామాలీల నిరవదిక దీక్షలు

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సివిల్ సప్లై హామాలీ యూనియన్ ఆధ్వర్యంలో హామాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నిరవదిక సమ్మె దీక్షలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉద్యతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యావసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాణాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల




లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు.

# తాపీమేస్త్రీ భవనం ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

*మఠంపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన తాపీ మేస్త్రీల భవనం ప్రారంభోత్సవానికి రావాలని ఆదివారం మండలకేంద్రానికి చెందిన తాపీ మేస్త్రీల సంఘం నాయకులు, మఠంపల్లి గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో హుజూర్‌నగర్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పచ్చిపాల ఉపేందర్, మండల కార్మిక సంఘం అధ్యక్షులు పులుసు నరేష్,పలువురు ఉన్నారు.

# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం డా॥అవ్వారి శ్రీనివాస ప్రసాద్ తన తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు స్వర్గీయ అవ్వారి బాలయ్య జ్ఞాపకార్థం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, డా॥సుమన్ కల్యాన్, డా॥కాటం రాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, మలిగె శ్రీను, జెల్లా మురళి, స్మార్ట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, ఆలె నాగరాజు, పాండు, శివ, అనిల్ తదితరులున్నారు.

బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 37వ రోజు అమృతం వెంకటేశం-లక్ష్మీల దంపతుల కుమారుడు అమృతం మహేష్-మమతల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్,



తొర్పునూరి నర్సింహ, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వాజు మల్లేశంచారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

# మందడి వెంకటరెడ్డి విగ్రహం ఆవిష్కరణ

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దాచారం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి స్వర్గీయ మందడి వెంకటరెడ్డి శి లా వి గ్ర హా న్ని న ల్లగొండ ఎంపి కెప్టెన్ నలమాద ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

తుంగతుర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కుమార్ అన్నారు.గురుఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, గ్రామ సర్పంచ్ నకిరేకంటి విజయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక కరుణాకర్, చంటి, కొమ్ము కృష్ణ, కుంచెం సమ్మయ్య, కాసర్ల పరుశురాములు, పుల్లూరు పరశురాములు, దుర్గరాజు, నవీన్, సైదులు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల ఏకపక్ష తీరు భాదాకరం

కోదాడ రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో అధికారుల ఏకపక్ష తీరును ఖండిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గత జూలై నెలలో పాలకవర్గం చేసిన తీర్మానం మేరకు రూ. 10 కోట్లు వివిధ వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానించారని ఆమె తెలిపారు. కాగా ఈ అభివృద్ధి కార్య క్రమాలు ఏ ఏ వార్డుల్లో చేపట్టాలో చైర్‌పర్సన్‌గా ఉన్న తనను సంప్ర దించకుండా అధికారులు వార్డులను ఎంపిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్ ఏకపక్ష నిర్ణయంతో వ్యవహరిస్తున్నారన్నారు. శంఖు స్థాపనల ఆహ్వానం ప్రకటనలో చైర్‌పర్సన్ పేరు లేకుండా రాజకీయాలు చేస్తు న్నారని ఆరోపించారు. శంఖుస్థాపన కార్యక్రమాల ఆహ్వాన సమాచారంలో కమీషనర్, పాలక మండలి పేరుతో అతి జాగ్రత్తగా ఆహ్వానం పంపారని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన కార్యక్రమంకు పంపించిన ఆహ్వాన సమాచారంలో కనీసం చైర్‌పర్సన్ పేరు కూడా పెట్టలేని దయనీయస్థితిలో మున్సిపల్ అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆమె విలేకరులకు తెలిపారు.

# అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్

చండూరు రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అభివృద్ధి మంత్రం పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మళ్లీ మళ్లీ మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక గాంధీజి విద్యా సంస్థల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని చెప్పిన కెటిఆర్ ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. అధికార పార్టీ గెలిస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలు అధికార పార్టీకి ఓటేసి గెలిపిస్తే సుమారు 45 రోజులు కావస్తున్నా నేటికీ ఏ ఒక్క పని చేపట్టలేదన్నారు. కేవలం సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గంతో పాటు జిల్లాకు నిధులు ఇస్తామని చెప్పారని, నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. మునుగోడు ఎమె ్మల్యేగా ఉన్న తాను రాజీనామా చేసిందే అభివృద్ధి కోసమని, అభివృద్ధి చేయలేకపోతే ఎందుకు హామీలిచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రోడ్డె క్కాయని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలు ఇప్పుడు ప్రెస్‌మీట్ పెట్టి రేవంత్‌రెడ్డి గురించి చెబుతున్నారన్నారు. నేను ఎప్పుడో చెప్పానని రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిలర్ అన్నారు. రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేయడం కంటే రాజకీయం వదిలేయడం బెటరన్నారు. ప్రజా సమస్యల గురించి కొట్లాడిన చరిత్ర రేవంత్‌రెడ్డిది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులంతా గుండె మీద చేయి వేసుకోని చెప్పాలని రేవంత్‌రెడ్డి నాయకత్వం బెటరో, మోదీ నాయ కత్వంలో పనిచేయడం మంచిదో తెలపాలన్నారు. గొల్ల కురుమలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలంగాణ మొత్తాన్ని అప్పుల పాలు చేసి ఇప్పుడు దేశాన్ని దోచుకోవాలని కెసిఆర్ చూస్తున్నాడని విమ ర్శించారు. దేశంలో అత్యంత అవినీతిమయమైన కుటుంబం నేడు మోదీ గురించి మాట్లాడుతుందని, మూడు పర్యాయాలు ముఖ్య మంత్రి, రెండుసార్లు పిఎంగా పనిచేసిన మచ్చలేని నాయకుడు మోదీ అన్నారు. ఇక్కడ టిఆర్ఎస్‌ను ప్రజలు బింద పెట్టే సమయం ఆసన్నమైనందునే కొత్త దుకాణం తెరవడానికి ఢిల్లీకి పోయాడన్నారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, ఇందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మోదీ నాయకత్వంలో పనిచేయడానికి ముందుకు రావాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినా, టిఆర్ఎస్‌కు ఓటేసినా ఒకటే అనుకుంటున్నా రన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు దోటి వెంకటేశం యాదవ్, కోడి గిరిబాబు, కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్, లింగయ్య, సంకోజు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

మునుగోడు, డిసెంబర్ 18 ప్రభాతవార్త




ఈ నెల 26న సిపిఐ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సురిగి చలపతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఎండి జానిమియా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని, ప్రతి గ్రామంలో తోరణాలు కట్టి ఎర్ర జెండాలకు రంగులు వేసి ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక దినోత్సవంతో పాటు ప్రతి గ్రామశాఖ సమావేశం నిర్వహించాలన్నారు. పార్టీ సభ్యత్వాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ వెంకన్న. కురుమూర్తి ముత్తయ్య, బోయపర్తి యాదయ్య, నరేష్, యాదయ్య, పందుల ముత్తయ్య, గుండ్లపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు

మర్రిగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

నాంపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న మండలాల్లో నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నాంపల్లి ఎక్సైజ్ ఇంచార్జి సిఐ భరత్ భూషన్ ఆదివారం తెలిపారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఉన్న నారాయణపురం మండలంలో నకిలీ మద్యం విక్రయించారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణలో భాగంగా గుర్రంపోడు, నాంపల్లి, చింతపల్లి, మర్రిగూడ మండలాల్లోని ఆయా బెల్టు షాపుల్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని వడ్డేపల్లి వైన్‌షాప్‌లు గతంలో పనిచేసిన వ్యక్తికి, కల్తీ మద్యం తయారు చేసి సరఫరా చేస్తున్న వ్యక్తులకు లింకు ఉండడంతో ఈ సరఫరా జరిగినట్లు అధికారుల విచారణలో తేలిందన్నారు. నకిలీ మద్యం డంపు హయత్‌నగర్‌లో కేంద్రంగా తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. నకిలీ మద్యాన్ని సరఫరా చేసిన గోవర్ధన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సంజయ్‌తో పాటు వారికి సహకరించిన వారిపై కూడా కేసు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నకిలీ మద్యం అమ్మినా, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లకు విక్రయించినా తమకు సమాచారం ఇస్తే కేసు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట పిఎస్ఐ వీరేశలింగం ఉన్నారు. సంబంధిత అధికారులు ఎన్ని దాడులు చేసినా, కేసులు నమోదు చేసినా బెల్టుషాపుల్లో మాత్రం విచ్చలవిడిగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం గమనార్హం.

# నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

శాలిగౌరారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని గురజాల గ్రామంలో శివాలయ పున:ప్రతిష్ట కార్యక్రమానికి తుంగతుర్తి ఎమె ్మల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ముఖ్య అతిధిగా వస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రంజిత్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు18 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండల బీఆర్ఎస్ కోఆర్డినేటర్‌గా పోలేపెల్లి రంజిత్‌రెడ్డి రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రంజిత్‌రెడ్డి ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య రంజిత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యేకు సహకరించిన ప్రతీ ఒక్కరికి రంజిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

మర్రిగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త



ఈ నెల 19, 20 తేదీలలో కట్టంగూరులో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల వెంకట్రామ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు, ఎడ్ల అంజయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనాధలైన చిన్నారులకు ఆర్ధిక సహాయం

మర్రిగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనాధలైన ఇద్దరు చిన్నారులకు పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆదివారం రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో శంషాబాద్‌లో అరుణ ఆత ్మహత్యకు పాల్పడడంతో ఇద్దరు చిన్నారులు సంతోష్‌కుమార్, మేఘనలు అనాధలయ్యారు. వీరి దీనగాధను తెలుసుకున్న ట్రస్టు చైర్మన్ మండల పరిధిలోని వట్టిపల్లిలో చిన్నారులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి చదువులకు అయ్యే ఖర్చును కూడా ఫౌ ండేషన్ ద్వారానే భరిస్తామని హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిరీష, సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, మొగిలి కిషన్, జాల గణేష్, పుప్పాల పాపయ్య, బాస లక్ష్మణ్, చిక్కుల శివలింగం, సైదులు, కొండయ్య, గిరి, పగిల్ల యాదగిరి, అనిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# హెలిప్యాడ్ కోసం తాటి చెట్లను తొలగించడం సరికాదు

**కెజికెఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేసిన గీత కార్మికులు**

**గుండెబోయిన రవి గౌడ్, కారుపోతుల యాదగిరి గౌడ్**

**కారుపోతుల సత్యం, పెరుమండ్ల రాజేందర్, మార్క జయశంకర్**

*వెంకటాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామం రామప్ప దేవాలయం వద్ద ఈ నెల 28న రాష్ట్రపతి రామప్పకు వస్తున్న సందర్భంగా హెలిప్యాడ్ దిగే స్థలంలో తాటిచెట్లు అడ్డుగా ఉన్నాయని 30 తాటి చెట్లను తొలగించాలని ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరైంది కాదని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన పాలంపేట గౌడ సంఘం అధ్యక్షులు కారుపోతుల సత్యం గౌడ్ అధ్యక్షతన హెలిప్యాడ్ వద్ద చెట్లను తొలగించిన స్థలాన్ని సందర్శించారు. అనంతరం తాటి చెట్లను తొలగించిన స్థలంలో గీత కార్మికులతో ధర్నా నిర్వహించారు. కారుపోతుల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రామప్పకు రాష్ట్రపతి రావడం హర్షించదగ్గ విషయమే అయినా తాటి చెట్లను తొలగించడం సరికాదని తెలిపారు. ఇప్పటికే పాలంపేట గ్రామంలో 105 మంది గీత కార్మికులు ఉంటే కేవలం ఒక చీరుకకు రెండు మూడు తాటి చెట్లు మాత్రమే వస్తున్నాయని దీనితో వారు ఉపాధి పొందలేక పోతున్నారని పేర్కొన్నారు. ఐదు ఎకరాల తాటి చెట్లను పెంచేందుకు స్థలం కేటాయించిన తరువాతనే హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల సుధాకర్, కోల శ్రీనివాస్ గౌడ్, బొనగాని రమేష్ గౌడ్, తడుక బాబు గౌడ్, తడుక కుమార్ గౌడ్, కుడికంటి శ్రీనివాస్ గౌడ్, ముత్యాల సదయ్య గౌడ్, జనగాం పద్మయ్య గౌడ్, జనగాం కొమురయ్య, రాంబాబు గౌడ్, జనగాం రవి గౌడ్, మార్క జయశంకర్ గౌడ్, ఎల్లల బిక్షపతి గౌడ్, కుడికంటి రాజు గౌడ్, బొమ్మ సాంబయ్య గౌడ్, రాపర్తి ఐలయ్య గౌడ్, రాపర్తి మోహన్ గౌడ్, కుమార్ గౌడ్, రాజు గౌడ్, రాజమౌళి గౌడ్, పెరుమండ్ల రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులకు ప్రభుత్వ భూములు కనిపించడం లేదా..?

**వెంకటాపూర్ అభివృద్ధి పై చిన్నచూపు ఎందుకు**

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

*వెంకటాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నా జిల్లా అధికారులకు కనిపించడం లేదా బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుంచి ఎటు చూసినా ప్రభుత్వ భూములే ఉన్నాయని అన్నారు. ఈ నెల 28న రామప్పకు రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో కనీసం హెలిపాడ్ నిర్మాణం కోసం కూడా ప్రభుత్వ భూములను గుర్తించలేని స్థితిలో అధికారులు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రానికి ఆరు కిలో మీటర్ల దూరంలో ఉన్న జవహర్ నగర్, లింగాపూర్ గ్రామాలలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఈ ప్రాంతంలో రానున్న రోజుల్లో అభివృద్ధి పరచాలంటే ఇక్కడ ఆర్టీఏ ఆఫీస్, ప్రభుత్వ కాలేజీలు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ఆయన కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు తంగళ్లపల్లి శ్రీధర్, తక్కెల్లపల్లి సుమన్ రావు, సోనాసింగ్ పాల్గొన్నారు.



## దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు పంపిణీ

**పేదలకు క్యాలెండర్ల అందజేత**

**పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత**

**మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) దేవ్ సింగ్**

*ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) భూక్య దేవ్ సింగ్ ఆదివారం నిరుపేదలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులతో పాటు క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా 75 కుటుంబాలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు, 2023 మంది ప్రజలకు 200 క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు కంటి నిండా నిద్రపోవాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమానికి కంకణం కట్టుకున్నామని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు జ్యూట్ బ్యాగులు అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, యూత్ సభ్యులు చేను నరేష్, బీరెల్లి మనోజ్, బీరెల్లి రవితేజ, శనిగరం ఆనంద్, అంబాల ప్రవీణ్, గోస్కుల వినయ్, చిర్ర సిద్దు, యాదండ్ల బాలకృష్ణ, కారుపోతుల సుమన్, ఆలకుంట్ల సాగర్, భూక్య వాల్ సింగ్, బీరెల్లి తిరుపతి, రెడ్డి లచ్చులు, దిగిని సంపత్, పాలకుర్తి సురేశ్, గ్రామ ప్రజలు కొత్తపల్లి దేవక్క, వేల్పుగొండ సంపత్, సమ్మక్క, ప్రమీల, రాజక్క గ్రామస్థులు పాల్గొన్నారు.



# కూలిన వంతెనను వెంటనే నిర్మించాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్గా వ్యవహరిస్తున్న రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్లో కూలిపోయిన వంతెనను వెంటనే నిర్మించాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం 30వ డివిజన్లోని హనుమాన్నగర్ బస్తీలో డివిజన్ ఇన్చార్జి రేణికుంట్ల ప్రీతం ఆధ్వర్యంలో సిపిఐ బృందంతో కలిసి కూలి పోయిన వంతెనను నాయకులు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో డివిజన్లో అభివృద్ధి



చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రామగుండం నగర పాలక వర్గం కార్పొరేషన్ మేయర్గా ఉన్న డివిజన్లోనే అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మేయర్ అభివృద్ధికి ఇదే నిదర్శనమని ఆయన విమర్శించారు. 30వ డివిజన్లో వంతెన కూలిపోయి 20 రోజులు గడుస్తున్న పట్టించు కోపోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. కూరగాయల మార్కెట్కు వెళ్లాలన్న, సింగరేణి ఆసుపత్రికి వెళ్లాలన్న, నిత్యం వస్తువుల కోసం వెళ్లాలన్న అదే మార్గం కాబట్టి తక్షణమే వంతెనను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని 30వ డివిజన్ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కాపురి సూర్య, రాజు, దీపక్, మల్లయ్య, చంద్రయ్య తదితరులున్నారు.

## హీరో అశ్విన్ను కలిసిన వడ్లూరి గంగరాజు

*చొప్పదండి ప్రభాతవార్త:*

కరీంనగర్ నగరంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన రాజు గారి గది ఫేమ్ హీరో అశ్విన్బాబును జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు మార్యద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డా. ఒంకార్, సాగర్, రమణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతుకు ఆర్థిక చేయూత



*చొప్పదండి ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు అట్ల కనుకయ్య అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోగా అదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## హీరో అశ్విన్ను కలిసిన వడ్లూరి గంగరాజు



*చొప్పదండి ప్రభాతవార్త:*

కరీంనగర్ నగరంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన రాజు గారి గది ఫేమ్ హీరో అశ్విన్బాబును జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు మార్యద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డా. ఒంకార్, సాగర్, రమణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## 7,8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి నామాల ఉమ విస్తృత ప్రచారం

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్గా ఎన్నికల్లో పోటీ చేస్తున్న వేములవాడ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ నామాల ఉమా లక్ష్మీరాజం తిప్పాపూర్లోని



7,8 వార్డులలో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నామాల ఉమ మాట్లాడుతూ సెస్ డైరెక్టర్గా తనను గెలిపిస్తే విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సెస్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమవుతుందని సెస్ డైరెక్టర్గా ఒక్క అవకాశం కల్పిస్తే సెస్ వినియోగదారులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్ కందుల క్రాంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పభుత్వ వ్యతిరేక విధానాలే బిజెపి అభ్యర్థిని గెలిపిస్తాయి

**వేములవాడ, ప్రభాతవార్త :**

ప్రభుత్వ వ్యతిరేక విధానాలే సెస్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని వేములవాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బంద మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం వేములవాడ రూరల్ అభ్యర్థి జక్కుల తిరుపతి తరపున బొల్లారం, హన్మాజీపేట గ్రామాల్లో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర

**జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్రను కార్యక్రమ నిర్వాహకులు శ్రీమహాశృంగదాస్ ప్రభు ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం సాయంత్రం జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు శ్రీశ్రీ రామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ రథయాత్ర కార్యక్రమం సమాజంలో భగవంతునిపై భక్తిభావం పెరిగి సమాజంలో సత్ప్రవర్తన పెరగాలనే ఉద్దేశంతో ఇస్కాన్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో జరిగింది. ఈ రథయాత్ర కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హరేకృష్ణ మహామంత్రం సంకీర్తనలు చేయుచు భక్తిభావంలో పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణమాచార్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వీహెచ్‌పీ కార్యవర్గ సభ్యులు బచ్చు బాలరాజు, బజాజ్‌తో పాటు పట్టణ ముఖ్యప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీనాగులమ్మ దేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

**కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :**

ప్రజలందరు భక్తిమార్గంలో నడిచినప్పుడే సమాజశాంతికి దోహదపడుతుందని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోగల నాగులమ్మ దేవాలయంలో శ్రీనాగులమ్మ దేవత విగ్రహం ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త సింగారం చంద్రాయ్య నిర్వహణలో స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో నాగులమ్మ విగ్రహం ఆలయంలో ప్రతిష్టించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాగులమ్మ ఆలయ ఏర్పాటు, విగ్రహ ప్రతిష్టాపనతో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ పేరం రాము, మండలపార్టీ అధ్యక్షులు రామోజీ, పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నజీర్, పూజారులు గౌతమ్‌సిద్దాంతి, సోమేశ్వర శర్మ, మండల యూత్ అధ్యక్షులు సతీష్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, ఎండి.షెన్ను, డి.సోమయ్య, ధర్మేందర్, గురుమూర్తి, కుమార్ పాల్గొన్నారు.



# గుడిసెలు వేసుకున్న ప్రతీ నిరుపేదకు పట్టాలు ఇచ్చి ఇల్లుకట్టివ్వాలి..

**లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :**

ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు నిలువ నీడకోసం చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని నిర్బంధంలో అణవాలని చూస్తే ఆగేది లేదని ఆదివారం భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ప్రజలకు పిలుపునిచ్చారు.



మండలంలోని నెల్లుట్ల , పటేల్‌గూడెం శివారులో జరుగుతున్న భూపోరాట సభకు సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేయిమంది పేదలు గత పన్నెండు రోజులుగా చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాటం న్యాయమైందేనని చెబుతున్న అధికారులు వారిని నిర్బంధంగా అణచివేయాలని చూస్తుండడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. పోరాటం చేస్తున్న పేదలు నేరస్తులు కాదని, గత సంవత్సర కాలంగా ఆ భూమిలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వివిధ రకాలుగా ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిదులను అనేక రూపాల్లో అడిగారని, విసుగు చెందిన ప్రజలు చివరకు ప్రత్యక్ష పోరాటంలోకి దిగారని అన్నారు. ఇదేమీ రాజ్యాంగ విరుద్దమైనది కాదని, జీవించే హక్కులో భాగంగా ఉండడానికి ఇల్లు, జాగా కోరడం న్యాయమైందని అన్నారు. ఇలాంటి న్యాయమైన పోరాటాన్ని ఎంత అణచాలని చూస్తే అంత పైకి లేస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు హామీ నిలబెట్టుకోకపోవడం మూలంగానే ప్రజలు ఇలా రోడ్డు ఎక్కాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, పోతుకనూరి ఉపేందర్, గడ్డం యాదగిరి, గుడిశాల రాములు తదితరులతోపాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

# సెక్యూరిటీగార్డ్స్ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవం

**జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా సమావేశం ఆదివారం సీఐటీయు జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయు అనుబంధ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల సాంబయ్య, సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ థర్డ్‌పార్టీ ఏజెన్సీలను రద్దుచేసి మార్కెట్ కమిటీల ద్వారానే సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత 25సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తు సేవ చేస్తున్న సెక్యూరిటీ గార్డులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం సెక్యూరిటీ గార్డ్స్ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాకేంద్రం గౌరవ అధ్యక్షులుగా రాపర్తి రాజు, జనగామ జిల్లా అధ్యక్షులుగా బొట్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా టి.శ్రీనివాస్ (స్టేషన్‌ఘన్‌పూర్), కోశాధికారిగా సర్దార్ సత్యనారాయణ(కొడకండ్ల), ఉపాధ్యక్షులుగా సాదం కుమారస్వామి (జనగామ), లవిశెట్టి రమణ(కొడకండ్ల), సిహెచ్.ఎల్లమ్మ (జనగామ), సహాయ కార్యదర్శులుగా బి.రమేష్(పాలకుర్తి), బి.వెంకన్న(స్టేషన్‌ఘన్‌పూర్), కమిటీ సభ్యులుగా జి.కిషన్, జి.రవీందర్, నిరోష, బి.ప్రవీణ్, సమీనాబేగం, బి.కృష్ణ, బి.వేణు, లక్ష్మయ్య, నవీన్, 25మందితో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య తెలిపారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బచ్చన్నపేట, డిసెంబరు18 ప్రభాతవార్త :**

మండలంలోని పోచన్నపేట జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ



సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అందరు కూడా ఇరవై సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసుకోవడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆనాటి చదువు నేర్పించిన గురువులనుఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు చూపించిన సన్మార్గంలోనే నడిచి ప్రస్తుతం వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతు ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు నాగభూషణం, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, బాలకుమార్, సరస్వతి పాల్గొనగా విద్యార్థులు ఉమేష్, రవి, కరుణాకర్, భానుచందర్, జ్యోతి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమిటీహాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం వడిచర్ల గ్రామంలో నూతనంగా



నిర్మించనున్న కమిటీ హాల్ నిర్మాణంకోసం ఆదివారం ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జడ్పీటీసీ గుడివంశీ ధర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అలాగే మహిళా సంక్షేమంకోసం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్నహస్తం అందించిన కుందూరు

**కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :**



కొడకండ్ల వచ్చే మార్గమధ్యంలో బయ్యన్నవాగు బ్రిడ్జి మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు రాయపర్తి మండలం జగన్నాథపల్లి కొత్త తండాకు చెందిన భార్యభర్తలు గుగులోతు బూలి, బిక్య ద్విచక్రవాహనంపై నుంచి పడిపోవడంతో భార్యభర్తలకు తీవ్రగాయాలై బాధపడుతుండగా అటుగా వెళ్ల తున్న



ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించి వారికి వైద్య చికిత్సకోసం హన్మకొండకు తరలించారు. ఇదే మూల మలుపు వద్ద ఇంతకు ముందుకూడా పలువురు ప్రమాదవశాత్తు పడి గాయాల పాలయ్యారని, ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయమని ఏఈతో మాట్లాడినట్లు తెలిపారు.

## దళిత బంధుతో దళితుల ఆత్మగౌరవం పెరిగింది

*కోదాడ రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దళితుల ఆత్మగౌరవాన్ని పెంచారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండలో దళిత బంధు పథకం కింద లబ్దిదారుడు ఏర్పాటు చేసుకున్న ఎస్ఆర్ఎం స్పోర్ట్స్ ఫిట్‌నెస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల పక్షపాతి అన్నారు. దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయన్నారు. ఎటువంటి బ్యాంకు షరతులు లేకుండా తిరిగి చెల్లించేది లేకుండా పది లక్షల రూపాయలు అందజేయడం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని అత్యంత ధైర్యవంతమైన పథకమని, ఈ ఆలోచన కెసిఆర్‌కు మాత్రమే సాధ్యమన్నారు. లబ్దిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్దిదారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, సర్పంచ్ అలివేలు మంగమ్మ, టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, చందు నాగేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, వంటిపులి రమా శ్రీనివాస్, సలీం, భిక్షం, శేషు, అంబేద్కర్, మాజీ సర్పంచ్ శ్రీను, గీత, లబ్దిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*కోదాడ రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



స్థానిక వాసవి భవన్‌లో ఆదివారం వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇమ్మడి సతీష్‌బాబు, సేకు శ్రీనివాసరావు, కోశాధికారిగా వెంపటి ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. వాసవి క్లబ్ పిఎస్‌టిల 1010 ఫారంను ఎలెక్ట్ గవర్నర్ వంగవీటి గురుమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. 2023 సంవత్సరం వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ శాశ్వతంగా గుర్తుండి పోయే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, కార్యదర్శి ఇమ్మడి సతీష్‌బాబు, కోశాధికారి వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, వెంపటి మధుసూదన్, రాయపూడి వెంకటనారాయణ, చల్లా ప్రకాష్‌రావు, గాధంశెట్టి శ్రీనివాసరావు, వంగవీటి లోకేష్, గరిణె శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, పత్తి నరేందర్, చుండూరు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు

*రాజపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలనసౌలభ్యంమేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు 131 వ రోజు ఆదివారం చుట్టుఉన్నగ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో గౌరయిపల్లి గ్రామనివాసులు బింగిలక్ష్మిపతి బల్లకౌసల్య ఆ బింగిరమేష్ గురంసిద్దిరాములు కలకుంట్లకొమురయ్య చల్లురుచిన్నపోచయ్య జీ యస్.కె.హుసేన్ కొన్నెపోచయ్య పుల్లినవిన్ ఎలాగందులశ్రీనివాస్ లెల్లపాటి నర్సిరెడ్డి ఎదునూరిప్రబాకర్ బండరిరాజు కటకంనాగేష్ కటకం గణేష్ పాముసత్తయ్య యస్.కె.హుసేన్ పులినవిన్ చిట్టిమిల్ల శ్రీనివాస్ బొమ్మనరేశ్ నల్లఅశోక్ నెరేళ్ల బాద్రయ్య బైరా బిరప్ప కుమ్మరి బిక్షపతి శివయ్య ఆడెపుశ్రీశేలంచల్లురుగ్రామ యువకులు పాల్గోన్నారు మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రం గోవా విముక్తి పొందిన రోజు

### 1961, డిసెంబర్ 19న పోర్చుగీస్ నుండి విముక్తి పొందిన గోవా

### 1987, మే 30న ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు

*నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకున్నారు. 210 సంవత్సరాల పాటు వివిధ దశల్లో సుధీర్ఘ పోరాటం చేసిన అనంతరం భారత దేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్దించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గోవాను పోర్చుగీస్ వారు తమ ఆధీనంలోనే ఉంచుకున్నారు. భారతదేశానికి పశ్చిమ తీర ప్రాంతంలో ఉన్న చిన్న రాష్ట్రం గోవా. దేశంలోనే మంచి పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన రాష్ట్రం. 1960 వరకు పోర్చుగీసు గోవాను వ్యాపార నిమిత్తం తన ఆధీనంలోనే ఉంచుకుంది. భారత ప్రభుత్వం అనేక అభ్యర్ధనలు చేసినప్పటికీ వారు అందుకు అంగీకరించలేదు. ప్రధమ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గోవాకు విముక్తి కల్పించాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించారు. 1961, డిసెంబర్ 19న పోర్చుగీస్ అధికారం నుండి గోవా రాష్ట్రానికి విముక్తి కలిగింది. గోవాను డామన్ డయ్యూతో పాటు కేంద్రపాలిత ప్రాంతంగా పరిగణించారు. 1997, మే 30న గోవాకు ప్రత్యేక రాష్ట్ర హోదా కల్పించారు. డిసెంబర్ 19, గోవా విమోచన దినోత్సవంగా మే 30 ప్రత్యేక రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. గోవా రాజధాని పనాజి. కేవలం రాష్ట్రంలో రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి పనాజి, మార్గవ్ జిల్లాలు ఉన్నాయి. రెండు జిల్లాలను 11 తాలూకాలుగా నిర్ణయించారు. అతి పెద్ద నగరం వాస్కోడిగామా. అధికార భాష కొంకణి. రాష్ట్ర స్థాయిలో ఒకే సభ ఉంది. 40 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి. అరేబియా సముద్రం అంచున ఉన్న గోవాను కొంకరణ తీరం అంటారు. 16వ శతాబ్దంలో పోర్చుగీసు వర్తకులు గోవాలో స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధికారాన్ని హస్తగతం చేసుకుని 450 ఏళ్లు పరిపాలించారు. 1961లో భారత ప్రభుత్వం సైనిక చర్యను నిర్వహించి గోవాను భారతదేశ ఆధీనంలోకి తీసుకువచ్చింది. ఆహ్లాదకరమైన బీచ్‌లు, చారిత్రాత్మతకమైన కట్టడాలు, అందరినీ ఆకట్టుకునే వన సంపద, కోటలు చూడటానికి మరెన్నో ప్రదేశాలు ఉండడంతో గోవా మంచి పర్యాటక కేంద్రంగా పేరుగాంచింది. హిందూ దేవాలయాలు రంగులతో నిండి ఉంటాయి. సుగంధ ద్రవ్యాల వ్యాపారమే పోర్చుగీస్ వారి లక్ష్యం. ఈ క్రమంలోనే గోవాను వదలకుండా స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కూడా పరిపాలించడంతో సైనిక చర్య ద్వారా పోర్చుగీస్ వారికి వ్యతిరేకంగా పోరాడి గోవా రాష్ట్రానికి విముక్తి కలిగించారు. 1961, డిసెంబర్ 12న భారత సైన్యం గోవాలో ప్రవేశించింది. నాలుగైదు రోజుల పాటు పలు ఘర్షణలు చోటుచేసుకున్న అనంతరం డిసెంబర్ 19న గోవాకు విముక్తి కలిగింది. భారతదేశంలో గోవా 25 రాష్ట్రంగా 1987, మే 30న ఏర్పడింది. పొడవైన సముద్ర తీరం ఉంది. అక్కడి బీచ్‌లు ఎంతో చూడముచ్చటగా ఉంటాయి. నదులు, ఉప నదులు ఉంటాయి. అరేబియా సముద్ర తీరాన ఉండడంతో వాతావరణం వేడిగా, తేమగా ఉంటుంది, వేసవిలో ఉష్ణోగ్రతలు కొంత మేరకు పెరిగినప్పటికీ డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. ఓడలపై రవాణా గోవాలో ముఖ్యమైన జీవనోపాధి. పలు నదుల్లో చేపలు పడుతుంటారు. పర్యాటక రంగం గోవా ఆర్థిక పటిష్ట వ్యవస్థకు తోడ్పడుతుంది. దేశానికి వచ్చే విదేశీ యాత్రికులు ఎక్కువ శాతం గోవాను సందర్శిస్తుంటారు. ఆరంబల్ బీచ్ చాలా ప్రసిద్ది చెందినది. ఖనిజ సంపద బాగా లభిస్తుంది. ఎక్కువ జనాభా మత్స్య పరిశ్రమ ఆధారంగా జీవిస్తుంటారు. గోవాలో గణేష్ చతుర్థశి, క్రిస్మస్, న్యూ ఇయర్ తదితర పండుగలను ఆనందోత్సాహాలతో జరుపు కుంటారు. సంగీతానికి మంచి ఆదరణ ఉంది. వరితో పాటు పలు పంటలు పండిస్తారు. రుచికరమైన వంటలు గోవా ప్రత్యేకత. ఫుట్‌బాల్ జనాధారణ కలిగిన క్రీడ. గోవాలో ఎన్నో ఫుట్‌బాల్ క్లబ్‌లు ఉన్నాయి. క్రికెట్‌కు కూడా ఆదరణ పెరుగుతుంది. హాకీ క్రీడ కూడా గోవాలో ప్రజాధరణ పొందింది. కొబ్బరి తోటలు బాగా ఉన్నాయి. విద్యారంగానికి మంచి ఆదరణ ఉంది. ఉన్నత విద్యకు సంబంధించి విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్, మెడికల్, హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం కోర్సులు అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా మరాఠీ, కొంకణి మాధ్యమాలను అమలు చేస్తున్నారు. ఇంగ్లీష్ మీడియంకు కూడా ఆదరణ పెరుగుతుంది. ఎంతో మంది గోవాను సందర్శిస్తూ అక్కడి ప్రదేశాలను చూసి ఆనందిస్తున్నారు.

## ఈ రోడ్డుకు మోక్షమెప్పుడో?

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



ఈ రోడ్డుకు మోక్షమెప్పుడని ప్రజలు కళ్లు కాయలు కాచే విధంగా ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రం నుండి గణపవరం మీదుగా కీతవారిగూడెం వరకు విస్తరణ పనులు చేపట్టాల్సి ఉండగా నిధులు మంజూరు అయినప్పటికీ మండల కేంద్రంలో పనులు చేపట్టకపోవడంతో రోడ్డుకు మోక్షమెప్పుడని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రోడ్డు మరమ్మత్తులు, విస్తరణ పనులకు నిధులు మంజూరైనా సంబంధిత కాంట్రాక్టర్ కీతవారిగూడెం నుండి వెలిదండ వరకు పనులు ముమ్మరంగా చేపడుతున్నప్పటికీ మునగాల నుండి కొక్కిరేణి వరకు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులకు ముందుకు రావడం లేదని ప్రజాప్రతినిధులు సమాధానం వెలిబుచ్చుతున్నారు. రోడ్డు పనులు ప్రారంభం కాక ముందే ఆగిపోవడంతో వర్షాలు వస్తే గణపవరం బ్రిడ్జి వద్ద నెలకొన్న ఇబ్బందులు తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టరే స్వయంగా పనులు చేపడతామని హామీ ఇచ్చినా నేటి వరకు హామీ నెరవేరలేదని గణపవరం గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పనులు చేపట్టి రహదారి మరమ్మత్తులకు మోక్షం కల్పించి ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న మోదీ సర్కార్

*కోదాడ టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తూ రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై దాడి చేస్తూ పార్లమెంట్‌లో సభ్యులను డబ్బులతో కొనుగోలు చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని బిజెపికి అనుకూలంగా మార్చుకోవాలని ప్రయత్నం చేస్తుందని, అటువంటి ప్రయత్నాలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు తిప్పికొట్టాలన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్ల కాలంలో ఎనిమిది ప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు. అనేక రకాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న మతతత్వ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు ప్రీమియం విషయంలో వయస్సుతో సంబంధం లేకుండా రైతులకు రైతుబంధు అమలు చేయాలని, ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు విడుదల చేసి ప్రజలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, కోట గోపి, ముల్కలపల్లి రాములు, ముత్యాలు, ఏనుగుల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశించిన ఫలితాలివ్వని సెగ్రిగేషన్ షెడ్లు

## వర్మి కంపోస్టు తయారీ భారమంటున్న సర్పంచ్‌లు

## రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చనున్న వర్మి కంపోస్టు

*నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామ పంచాయితీలకు ఆదాయ వనరు కల్పించేందుకు గాను సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. 2020లో ప్రతి గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్లు, డ ంపింగ్ యార్డులు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలను నిర్మించారు. ఒక్కొక్క సెగ్రిగేషన్ షెడ్‌ను రూ. 2.50 లక్షలు వెచ్చించి నిర్మించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడంతో షెడ్లను ఏర్పాటు చేశారు. గ్రామాల నుండి సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేయడమే సెగ్రిగేషన్ షెడ్ల ఉద్దేశ్యం. చెత్తను వేరు చేసిన అనంతరం వర్మి కంపోస్టు తయారు చేస్తే గ్రామపంచాయితీలకు ఆదాయ వనరులు సమకూరుతాయి. ఈ క్రమంలోనే వాటి నిర్మాణం చేపట్టినప్పటికీ ఆశించిన ఫలితాలు కలగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్మి కంపోస్టు తయారీ భారమవుతున్నందున సర్పంచ లెవరూ ముందుకు రావడం లేదు. ఏ మండలంలో చూసినా రెండు, మూడు గ్రామాలు మినహాయిస్తే వర్మి కంపోస్టు తయారు చేసిన గ్రామాలు కనిపించడం లేదు. వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో సదరు గ్రామాలను గుర్తించవచ్చు. మండల పరిషత్ అధికారులు కూడా సర్పంచ్‌లను ఒత్తిడి చేసే పరిస్థితులు కనిపించడం లేదు. చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలైన సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేసు _న్నారు. చేసిన వాటికి బిల్లులు చెల్లిస్తే కొత్త పనులు చేసే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. దీంతో ఎక్కడా కూడా ఆశించిన స్థాయిలో వర్మి కంపోస్టు తయారవడం లేదు. ఈ కంపోస్టును తయారు చేసిన అనంతరం గ్రామపంచాయితీల ద్వారా అమ్మితే ఆదాయ వనరులు సమకూర్చు కోవచ్చు. ఎక్కువగా రైతులు వర్మి కంపోస్టును వ్య వసాయ భూముల్లో వినియో గిస్తారు.



వాన పాములతో ఈ ఎరువును తయారు చేయడం ఫలితంగా భూమి మరింత సారవంతంగా తయారై పోషక విలువలు పెరిగి పంట అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుంది. ఈ ఎరువుతో లాభాలు ఉన్నప్పటికీ తయారు చేసేందుకు నిర్వహణ భారం పెరుగు తున్నందున సర్పంచ్‌లు ముందుకు రావడం లేదు. వానపాములను సేకరించి వాటితో ఎరువులు తయారు చేసే పద్ధతిని వానపాముల ఎరువు లేదా వర్మి కంపోస్టు అంటారు. వ్యవసాయ వ్యర్థ పదార్థాలను సేంద్రీయ పదార్థాలను ఎరువుగా మారడానికి అనుకూలంగా ఉంటుంది. వానపాములు వ్యర్థ పదార్థాలను తినడమే కాకుండా రైతుకు ఎరువుగా ఉపయోగ పడుతుంది. కిలో వానపాములు రోజుకు ఐదు కిలోల చెత్త పదార్థాలను కంపోస్టుగా మారు స్తాయని అధికారులు అంటున్నారు. వానపాములు అవి తిన్న ఆహార పదార్థాలన్నీ 5-10 శాతం కావాల్సిన శరీర పోషణకు ఉపయోగించుకుని మిగిలిన పదార్థాన్ని విసర్జిస్తాయి. విసర్జించిన పదార్థానే వర్మి కంపోస్టు అంటారు. పలు రకాల వానపాములు వర్మి కంపోస్టు ఎరువు తయారు కావడానికి ఉపయోగపడతాయి. ప్రభుత్వం ముందు చూపుగా సెగ్రిగేషన్ షెడ్‌లను ఏర్పాటు చేసినప్పటికీ వర్మి కంపోస్టు ఎరువు పూర్తి స్థాయిలో తయారు చేయడానికి అవకాశాలు సన్నగిల్లాయి. గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి హరితహారం మొక్కలు పెంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలిథీన్ సంచులు, విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామాల్లో ఈ మొక్కల పెంపకానికి వర్మి కంపోస్టు ఎంతగానో ఉపయోగపడుతుంది. గ్రామ పంచాయితీల నుండి కొనుగోలు చేసుకుని మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవచ్చు. కానీ సర్పంచ్‌లు పెద్దగా వర్మి కంపోస్టు ఎరువు తయారీకి ఆసక్తి చూపకపోవడంతో మొక్కల పెంపకానికి ప్రత్యామ్నాయ మార్గాలను వెతు క్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రసు _తం గ్రామాల నుండి తరలించిన చెత్తను డంపింగ్ యార్డుల వద్ద కుప్పగా వేసి మంట పెడు తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్మి కంపోస్టు ఎరువు తయారీకి చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరు తున్నారు. సర్పంచ్‌లపై భారం పడకుండా ప్రత్యేక నిధులు కేటాయించి కంపోస్టు ఎరువు తయారయ్యేలా సహకరించాలని పలువురు సర్పంచ్‌లు అంటున్నారు.

# వాడివేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

## నివేధికలు ఇవ్వని అధికారులపై నిప్పులు చెరిగిన ఎంపిపి

## వార్త కథనంపై మండల సభలో ప్రత్యేక చర్చ

*గుండాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తా ంఢ్ర అమరావతి శోభన్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. మొక్కుబడి ఎజెండా అంశాలు ఇవ్వడం ఒకెత్తైతే ప్రతీ మూడు మాసాలకు ఒక్కసారి ప్రతిష్టా త్మకంగా నిర్వహించే సర వ్వసభ్య సమావేశానికి ఎజెండా అంశాలు ఇవ్వకపోతే ఎలా అంటూ సంబందిత అధికారులపై ఎంపిపి నిప్పులు చెరిగారు. వాస్తవంగా ప్రభుత్వం ప్రతిష్టాత మ్కంగా నిర్వహింస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులు గౌరవ సభ్యులకు తెలియకపోతే ఎలా అంటూ నివేధికలు ఇవ్వని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకునేలా ఏకగ్రీవంగా తీర్మానించాలని కోరగా సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తూ మొక్కుబడి గణాంకాలు చూపుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ఎంపిపి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏగ్రామంలో ఏ స్కీమ్ కింద పనులు జరుగు తున్నాయో మండల పరిషత్ సభ్యులకు తెలి సేలా అధికారులు నివేధికలు ఇవ్వాలని, ఇదే పరిస్థితి తిరిగి పునరావృత్తం అయితే బాద్యులను ఉపేక్షించబోమన్నారు. అనంతరం వివిద శాఖల పనితీరుపై ఎజెండా అంశాల వారిగా సమావేశం నిర్వహించారు. అనంతరం పలు సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిదులు అడిగిన సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ అధికారులను కోరారు. కిందిస్థాయి సిబ్బందిని పంపి చేతులు దులుప ుకునే శాఖ అధికారులు పరిస్థితులు మార్చు కోవాలని అలా జరగకపోతే వాస్తవ పరిస్థితులను



ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి సంబంధిత శాఖాధికారులకు నివేధించాలని సర వ్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపి దృష్టికి తీసుకుపోయారు. శనివారం వార్తలో ప్రత్యేక కథనంపై సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక చర్చకు దారితీసింది. గుండాల పిహెచ్‌సిని 50 పడకల ఆస్పత్రికిగా మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్‌రెడ్డి తోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్‌గా గుడ్ల నరేష్

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

బువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఆదివారం ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గుడ్ల నరేష్ నియామక పత్రం అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ ఆలేరు ఎంపీపీ గందమల్ల అశోక్ కోఆప్షన్ యాకుబ్ . ఆకుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణానికి వెళ్ళి కార్యాలయానికి డుమ్మా

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



కళ్యాణానికి వెళ్లిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు విధులకు డుమా ్మ కొట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు కళ్యాణ వేడుకల్లో పాల్గొనేందుకు సూర్యాపేట వెళ్లి తిరిగి కార్యాలయానికి రాలేదని చెప్పడం విశేషం. దీనికి తోడు మద్యాహ్నం వరకు విధులు నిర్వహించామని, మద్యాహ్నం మూకుమ్మడిగా సెలవు తీసుకుని వెళ్లామని చెప్పడం గమనార్హం. ముఖ్య శాఖ అధికారుల పనితీరు ఇలా ఉంటే గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఇతర అధికారుల పని తీరు ఎలా ఉంటుందో దీనిని చూస్తే అర్థమవుతుందని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ఉపాధి హామీ సిబ్బంది కూడా పూర్తి స్థాయిలో కళ్యాణ వేడుకలకు వెళ్లినట్లు సమాచారం., గతంలో పనిచేసిన సూపరింటెండెంట్ ఆహ్వానం మేరకు కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారని, మద్యాహ్నం వరకు విధులు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రేవంత్‌రెడ్డిని సన్మానించిన ప్రమోద్‌కుమార్

*భువనగిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*



పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో నూతనంగా నియముతుడైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ వెంట వెళ్లిన పార్టీ కౌన్సిలర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేశ్, ఈరపాక నర్సింహ, పడిగెల రేణుక ప్రదీప్, వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, గోద రాహుల్, ఎలుగల రాజయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, గ్యాస్ చిన్న, బింగి నరేష్, విటల్ వెంకటేష్, సాల్వేరు ఉపెందర్, వడిచర్ల శరత్‌యాదవ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# దశ దినకర్మలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

*మద్దిరాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలోని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు మాతృమూర్తి సరోజనమ్మ దశదినకర్మను ఆదివారం స్వగృహంలో నిర్వహించారు. రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యక్రమంలో పాల్గొని సరోజనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.